RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష

# ప్రజా గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
PRAJA GONTHUKA NEWS

విలేకరులు కావలెను

తెలుగు పత్రిక రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతు విశేష ఆదరణ పొందుతున్న ప్రత్యక్ష ప్రజా గొంతుక (RNI:TGTEL/25/A1032) తెలుగు దినపత్రిక మరియు ప్రజా గొంతుక ఛానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో పనిచేయుటకు జిల్లాలో జిల్లాల వారీగా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారి గా ఆర్సీ ఇన్చార్జులు, మండలల వారీగా విలేకరులు కావలెను.

Cell: 9948686969 ,96763 33440

తెలంగాణ/ ఆంధ్రప్రదేశ్ సంపుటి: 01 సంచిక: 98 పేజీలు: 08 సోమవారం22సెప్టెంబర్2025



## రాజకీయ లబ్ధి కోసం

# నా పేరును వాడుకోవద్దు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన డీఎస్పీ నళిని తెలుగు రాష్ట్రాల ప్రజలకు రాసిన బహిరంగ లేఖ చర్చానీయాంశమైంది. ఇది నా మరణ వాంగ్మూలం అంటూ బహిరంగ లేఖను ఆమె తన ఫేస్‌బుక్ ఖాతాలో పోస్టు చేశారు.తన ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా ఉందని, త్వరలోనే తన జీవితం ముగియబోతుందని ఆమె లేఖలో పేర్కొన్నారు. తాను సీఎంకు పెట్టిన దరఖాస్తు బుట్టదాఖలైంది.. తాను చనిపోయాక రాజకీయ లబ్ధి కోసం తన పేరును వాడుకోవద్దు అని ఆమె సూచించారు. వచ్చే జన్మలో మోక్ష సాధన కోసం ప్రయత్నిస్తాను అని నళిని తెలిపారు.



## పోలీస్ వాహనాలకు

# కొత్త లుక్

ప్రజా గొంతుక డెస్క్ ప్రభుత్వ వాహనాలపై 'టీఎస్' స్థానే టీజీ స్టిక్కర్లను అతికిస్తున్నారు.తాజాగా, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్, పెట్రోల్ వాహనాలపై ఉన్న పాత స్టిక్కర్లను తొలగించి, 'తెలంగాణ పోలీస్' స్టిక్కర్లను అమర్చాలని కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశించారు. దీంతో మొత్తం 188 ప్రభుత్వ వాహనాలపై టీఎస్ స్టిక్టర్లను తొలగించి, కొత్తగా టీజీని అమర్చే ప్రక్రియ మొదలైంది..రాజధాని హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ వాహనాలకు దాదాపు రూ. 1.6 కోట్ల వ్యయంతో ఈ ప్రక్రియ పూర్తిచేశారు. ప్రతి వాహనంపై స్టిక్కర్ల తొలగింపు, తెలంగాణ పోలీస్ స్టిక్కర్లను అతికించడం, మెషిన్ పాలిషింగ్, అవసరమైతే బంపర్లు, డోర్లు, ప్యానెళ్లపై డెంటింగ్, పెయింటింగ్ వంటి చిన్న చిన్న రిపేర్లు కూడా చేయించారు.



# నమో యువ రన్ 3-కే మారథాన్

ప్రజా గొంతుక డెస్క్ ఈ మారథాన్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని మాట్లాడారు.మోదీ 75 ఏళ్ల సందర్భంగా నషా ముక్త్ భారత్ పేరుతో యువతను చైతన్యాన్నిచ్చేదే ఈ 3-కే రన్ కార్యక్రమం. యువతకు అవకాశాలు, పారిశ్రామిక అభివృద్ధి రావాలన్న స్వదేశీ ఉత్పత్తులు ప్రోత్సహించాలి' అని అన్నారు


# సీఎం సాయం చేయలేదు



ప్రజా గొంతుక డెస్క్ వరద బాధితులను ఆదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది" అని హరీష్ రావు ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా మున్సిపల్ శాఖ మంత్రిగా ఉండి కూడా నాలాలు శుభ్రం చేయించకపోవడం వల్లే వరదలు వచ్చాయని, గతంలో కేసీఆర్ నాయకత్వంలో నగరంలో నాలాలు శుభ్రం చేయించేవారని గుర్తు చేశారు.వరదల కారణంగా ఇళ్లలోని నిత్యావసర వస్తువులు కొట్టుకుపోయాయని, ప్రజలు తినడానికి కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వరద బాధితులకు ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదని విమర్శించారు. హైదరాబాద్‌లో వరదల్లో కొట్టుకుపోయి 7, 8 మంది చనిపోవడానికి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యమే కారణమని హరీష్ రావు ఆరోపించారు.

## ఢాకా నుంచి చిట్టగాంగ్ వరకు

# భారీ భూకంపం




ప్రజా గొంతుక డెస్క్ మయన్మార్‌ను 7.7 తీవ్రతతో భూకంపం కుదిపేసింది. ఢాకా, చిట్టగాంగ్‌తో సహా బంగ్లాదేశ్‌లోని అనేక ప్రాంతాల్లో ప్రకంపనలు సంభవించాయిఇప్పటివరకు ఎటువంటి ప్రాణనష్టం సంభవించలేదని బంగ్లాదేశ్ వాతావరణ శాఖ తెలిపింది.

# సిద్దిపేటకు రావాలంటే ఆంక్షలా?



ప్రజా గొంతుక డెస్క్ సిద్ధిపేటకు రావాలంటే ఆంక్షలు ఉంటాయా? ఈ కుట్రలు సాగవు. సిద్ధిపేట ఎవరి జాగీరు కాదు, ఇలాగే వ్యవహరిస్తే మళ్ళీ.. మళ్ళీ వస్తానని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు.కుల, మతాలు కలిసి ఉండాలనే స్ఫూర్తితోనే తెలంగాణ ఉద్యమంలో కాళ్ళకు బలపం కట్టుకుని తెలంగాణ మొత్తం తిరిగానని, అప్పుడు ఉద్యమం లేదని గుర్తు చేశారు. 2004లో కేసీఆర్ ఎంపీగా పోటీ చేసిన రోజుల్లో ఎంకరేజింగ్ కోసం హరీష్ రావును సిద్ధిపేటకు తీసుకువచ్చారని కవిత గుర్తు చేశారు. ఆయన మాత్రం సిద్ధిపేటను ప్రైవేట్ ప్రాపర్టీగా, ఓ కేజీఫ్ లా మార్చుకున్నారని ఆరోపించారు. ఎవరి ఆంక్షలు పట్టించుకోమని, సిద్ధిపేట ఎవరి జాగీరు కాదని కవిత హెచ్చరించారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం22 సెప్టెంబర్2025

# ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం చేస్తున్న నల్ల శ్యామ్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 21 ప్రజా గొంతుక న్యూస్





జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్, హైదరాబాద్ కార్యవర్గసభ్యుడు, డిక్కి జిల్లా కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి మహ్మద్ ఇమ్రాన్, జగిత్యాల జిల్లా బ్యూరో, ఎడిటర్ చురకలు డైలీ న్యూస్ పేపర్, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూల మాలతో నివాళ్లు అర్పించి సేవలను స్మరించారు. అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవాలని ప్రతి ఆదివారం నిర్వహిస్తున్నామని నల్ల శ్యామ్ తెలిపారు.అంబేద్కర్ గారు రాజ్యాంగం రాయకుంటే పీడిత వర్గాలు అన్ని అడవుల్లో పశువుల కాపరులుగా మిగిలిపోయేవారని అన్నారు.కార్యక్రమం ముఖ్య అతిథి ఇమ్రాన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో అంబేద్కర్ కల్పించిన హక్కులను సాధించుకొనుటకు ప్రతి ఒక్కరు అవగాహనా కలిగి ఉండాలన్నారు. అవగాహణతో పోరాడి హక్కులను సాధించుకోవాలన్నారు. ప్రతి ఆదివారం ఇట్టి కార్యక్రమం చేస్తున్న నిర్వాహకులకు అభినందనలు తెలిపారుతెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేనేని రవీందర్ రావు మాట్లాడుతూ ప్రస్తుతం యువత చెడు మార్గంలో ప్రయాణిస్తూ విలువలు, ఆశయలు లేకుండా జీవితం కొనసాగించడం ఆందోళన కలిగించే అంశామన్నారు. ప్రతి ఆదివారం కుల మతాలకు, రాజకీయాలకు అతీతంగా నిర్వీరమంగా కొనసాగుతున్నఅంబేద్కర్ స్మరణం కార్యక్రమంలో పాల్గొని మహనీయులను కీర్తించాలని కోరారు. ఆముదం లింగారెడ్డి, ఆర్గనైసింగ్ సెక్రటరీ మాట్లాడుతూ భారత సమాజంలో సామాజిక వివక్షత, మహిళా వివక్షత అనేక వివక్షతలు క్రోడికరించి మంచి రాజ్యాంగం అందించారని తెలిపారు. అంబేద్కర్ మహనీయుని సేవలు ప్రతి ఆదివారం స్మరించుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో మద్దెల నారాయణ, కాయితి శ్రీనివాస్ అధ్యక్షులు జిల్లా ఎస్సీ ఉద్యోగుల సంక్షేమ సంఘం,కంటె అంజయ్య, పులి గోవర్ధన్ బరిసే కళావేదిక జిల్లా అధ్యక్షులు,, ఆనంతుల కాంతారావు ఎడిటర్ తెలంగాణ శక్తి, తక్కళ్ల దేవయ్య ఎడిటర్ మట్టిపూలు, మేనేని రవీందర్ రావు మనం జిల్లా స్థాపర్ మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్,ద్యావర సంజీవరాజు జిల్లా ఉపాధ్యక్షులు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్,నల్ల సురేష్, చెనల్ల సుమన్, బొట్ల విజయ్ రతన్, సంకె మహేష్, దాసండ్ల కమలాకర్,లక్కం సురేష్, ఎండీ హకీమ్,మొహమ్మద్ షాహిద్ అలీ, ఎండీ నయీమ్, డాక్టర్ ఎండీ ,అజాం,దుమాల గంగాధర్, కండ్లే హన్మంతు,మర్రిపల్లి శ్రీనివాస్ విజన్ ఆంధ్ర జిల్లా స్థాపర్,ఎండీ అబ్దుల్లా, మరియు ఇతర అంబేద్కర్ వాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయింది..

బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు అంబటి అర్జున్
ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 21//



తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం పై నమ్మకం పోయిందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటుతుందని బి ఆర్ ఎస్ జిల్లా నాయకుడు అంబటి అర్జున్ అన్నారు.ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేక ,ఆరు గ్యారంటీల పేరిట అమాయక ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు నమ్మకం పోయిందని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బి ఆర్ ఎస్ పార్టీ సత్తా చాటుతుందని ఆయన ధీమా వ్యక్తంచేశారు.ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ పార్టీ బయ పడుతుందని,రైతులకు ఎరువులు అందించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆయన ఎద్దేవా చేశారు.వృద్ధులకు 2000పెన్షన్ ను 4000 చేస్తామని,అదేవిధంగా మహిళలకు 2500 లు ఇస్తామని అబద్ధపు మాటలు చెప్పి మహిళలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అవలంబించే ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామన్నారు.

# సత్యం విద్యా మందిర్ లో బతుకమ్మ వేడుకలు.

విద్యాలయ ప్రిన్సిపాల్ పుట్ట మహేందర్ ఆధ్వర్యంలో,
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 21:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, శభాష్ పల్లి గ్రామంలోని సత్యం విద్య మందిర్ లో విద్యా మందిర్ ప్రిన్సిపాల్ పుట్ట మహేందర్ ఆధ్వర్యంలో తెలంగాణలో ప్రతిష్టాత్మకమైన పండుగ అయినటువంటి బతుకమ్మ పండుగ వేడుకల్లో సందర్భంగా సత్యం విద్యా మందిర్ లో విద్యార్థినిలతో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ పండుగ తెలంగాణలో మాత్రమే కనిపించే వేడుక, సాంప్రదాయాలకు, ఆచార వ్యవహారాలకు, పువ్వులను పూజించే సాంస్కృతి తెలంగాణలోనే ఉందని చెప్పుకోవచ్చు. బతుకమ్మను ఇంటి ఆడపడుచుగా కొలిచే సాంప్రదాయం తెలంగాణ ఆడపడుచులకే సొంతమని చెప్పుకోవచ్చు.

# పిట్లం మండల కేంద్రంలో లేబర్ కార్డుపై అవగాహన జిల్లా ప్రధాన కార్యదర్శి. అబ్దుల్ రజాక్

కామారెడ్డి./పిట్లం. ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్



భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం కామారెడ్డి జిల్లా నాయకులు పిట్లం మండల కేంద్రంలో పర్యటించడం జరిగింది అక్కడ కార్మికులతో కలిసి ప్రతి కార్మికుడు లేబర్ కార్డు చేసుకోవాలని తాపీ మేస్త్రి సెంట్రింగ్ మేస్త్రి పెయింటర్ కార్పెంటర్ ఎలక్ట్రిషన్ పలంబర్ వెల్డర్ టైల్స్ మేస్త్రి పునాదులు తవ్వే వాళ్లు రాళ్లు కొట్టేవాళ్ళు భవన నిర్మాణంలో నిమగ్నమైన కార్మికులు అందరూ తప్పనిసరిగా లేబర్ కార్డు చేసుకొని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కమల ఐలన్న గ నాయకత్వం లో ప్రతి కార్మికుడు సభ్యత్వం తీసుకొని సంఘంలో భాగస్వాము కావాలని తెలిపారు ఏవైనా సమస్యలు వస్తే సంఘం నాయకులు ముందుండి నాయకత్వం వహిస్తారని తెలపడం జరిగింది లేబర్ కార్డు ఉన్న కార్మికుని ప్రభుత్వం అందిస్తున్న పథకాలు వివాహ కానుక (కుటుంబంలో ఇద్దరు కూతుళ్ళ పెళ్లిడి ఒక్కొక్కరికి రూ 30,000/-) ప్రసూతి ప్రయోజనం (కుటుంబంలో ఇద్దరు కూతుళ్ళ రెండు డెలివరీ రూ 30,000/-)సహజ మరణం 2,30,000 ప్రమాదవశాత్తు మరణానికి 10,30,000/- ప్రమాదవశక్తు ఆంగ్ వైకల్యం సహాయం రూ.5.300000/-అంగవైకల్యం శాతం బట్టి సహాయం!!నమోదు చేయని కార్మికుల ప్రమాద ఉపశమనం రూ? 50000, లేబర్ కార్డు కావలసిన పత్రాలు, ధరఖాస్తుఫారము, ఆధార్ కార్డ్ జిరాక్స్, రేషన్ కార్డ్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ పాస్బుక్ జిరాక్స్, 2పాస్ ఫోటోలు, ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ధ్యానబోయిన.శ్యామ్, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ రజక్ స్థానిక నాయకులు మహమ్మద్ నశీర్ మల్లూరు.దత్తు చిల్లరిగి.మహేందర్ తదితరులు ఉన్నారు




# బివిఆర్ఐటి కళాశాలలో ఘనంగా ఇంజినీర్ల దినోత్సవం

ప్రజా గొంతుక//నర్సాపూర్//సెప్టెంబర్ 21//

నర్సాపూర్ మున్సిపల్ పట్టణ సమీపంలోని బి.వి.రాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బివిఆర్ఐటి సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 58వ ఇంజనీర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని విశ్ణ నేషనల్ లెవల్ 6 అవర్స్ కాడథాన్ బిల్డ్ విజన్ 2కె25.2వ ఎడిషన్ విజయవంతంగా నిర్వహించడం జరిగిందని.కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దుబాయ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రుధ్వి రాజు పెన్మెట్సా పి.స్నిగ్ధ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ అజైల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ హాజరై విద్యార్థులను ఇంజనీరింగ్ ప్రాధాన్యత ఆవిష్కరణలపై ప్రేరేపించారు.ఈసంవత్సరం మొత్తం25 జట్లు పాల్గొనగా అందులో4జట్లుప్రతిష్ఠాత్మక కళాశాలల నుండి పాల్గొని తమ సృజనాత్మక మోడల్స్ డిజైన్ కాన్సెప్ట్‌లు ప్రాజెక్ట్ ఆలోచనలను ప్రదర్శించాయి.ఈ కార్యక్రమాన్ని డైరెక్టర్ డా.కె. లక్ష్మీ ప్రసాద్ ప్రిన్సిపల్ డా. సంజయ్ దూబే, కన్వీనర్ డా. ఎస్. కృష్ణరావు హెచ్ఓడి సివిల్ ఆధ్వర్యంలో ఫ్యాకల్టీ కోఆర్డినేటర్లు ఎస్.కలప్ప జె. శివరాజ్,ఎం.అభయ్ సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.ఇంజనీర్ల దినోత్సవం ఉత్సాహాన్ని ప్రతిబింబించడమే కాకుండా, యువ ఇంజనీర్లకు తమ ప్రతిభను భవిష్యత్ మౌలిక సదుపాయాలు సివిల్ ఇంజనీరింగ్ దిశపై తమ దృష్టిని ప్రదర్శించేందుకు ఒక అద్భుత వేదికగా నిలిచిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల హెచ్ హెచ్ఓడి డీన్స్ ఫాకల్టీ మెంబర్స్ కళాశాల మేనేజర్ బాపిరాజు. డాక్టర్ లక్ష్మీప్రసాద్.శ్రీనివాస్. సురేష్.మల్లికార్జున్ కాంతారావు. వివిధ విభాగాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 21ప్రజా గొంతుక న్యూస్



గొల్లపల్లి మండలం రంగాధమునిపల్లి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు, మలి దశ తెలంగాణ ఉద్యమ కారుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు పద్మశాలి కుల పెద్ద మాటేటి పోచమల్లు యువజన సంఘం అధ్యక్షుడు మాటేటి తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రంగాధమునిపల్లి గ్రామంలో లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలను, త్యాగాలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దూరి రాజమల్లు గుంటుకుల రమేష్ రాపల్లి శ్రీహరి జగిశెట్టి స్వామి క్యాష్ గంగాధర్ మాటేటి స్వామి మాటేటి దత్తాత్రి మాటేటి వెంకటేష్ఎనగందుల కమలాకర్ చింతకింది స్వామి జక్కుల మల్లేశం పెద్దూరి కుమారస్వామి మాటేటి మల్లేశం అందె తిరుపతి వేములవాడ శ్రీకాంత్ వేములవాడ మహేశ్ వేములవాడ శ్రీను సాధన సురులు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# వలిగొండలో కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

వలిగొండ ప్రజా గొంతుక



వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు పలువురు మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో. పద్మశాలి సంఘం అధ్యక్షులు గంజి వెంకటేశ్వర్లు

గౌరవ అధ్యక్షులు సాయిని యాదగిరి దొంత శ్యాంసుందర్ నామాల జగన్మోహన్ పెండం విగ్నేష్ గ ర్దాసు మనోహర్ గంజి నారాయణ దంత శంకరయ్య ఐటిపాముల కుమార్ జెల్లా నరేందర్ గంజి బాల నరసింహ రాపోలు శ్రీనివాస్ వంగరి రమేష్ పాపానిరాజు నరసింహ శేఖర్ ఆంజనేయులు నవీన్ వల్లందాస్ లక్ష్మీనారాయణ బోడ ఈశ్వర్ ధనుంజయ లక్ష్మయ్య శంకర్ తదితరులు పాల్గొన్నారు




# సర్కారు వైద్యంపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలిలి

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజా గొంతుక (మెదక్ ప్రతినిధి రామాయంపేట సెప్టెంబర్ 21)


సర్కారు దవాఖానాల్లో అందించే వైద్య సేవలపై ప్రజల్లో విశ్వాసం కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సూచించారు. రామాయంపేట మండల పరిధిలో డి ధర్మారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆదివారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలోని రక్త పరీక్షల గది, ఎక్స్ రే, ల్యాబ్ గదులను పరిశీలించారు. ఆస్పత్రికి వచ్చిన రోగులతో మాట్లాడి వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎవరెవరు ఏ రుగ్మతతో వచ్చారని వాకబు చేశారు. ఆస్పత్రిలో జరిగిన ప్రసవాలు, ఇప్పటి వరకు జరిగిన ప్రసవాల వివరాలను చూశారు. మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా తదితర వ్యాధుల నమోదు,సాధారణ ప్రసవాలు, సిజరిన్ లు ఎన్ని జరిగాయని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి సౌకర్యాలతో పాటు, వైద్యులు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరినట్లు అవుతుందన్నారు.ప్రజారోగ్యం కాపాడటంలో వైద్యులు చిత్త శుద్ధితో వైద్య సేవలు అందించాలని సూచించారు.ప్రభుత్వం పేద ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తూ పనిచేస్తుందని తెలిపారు. ఆసుపత్రిలో ఏవైనా సమస్యలు ఉంటే తెలపాలన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## శ్రీ భగలాముఖి అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎంపీ సంతోష్ రావు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 21 :



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని శ్రీ శాస్త్రుల వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో అమావాస్య పర్వదినాన పురస్కరించుకొని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవస్థానంలో దర్శించుకొని పూజలు హెూమం నిర్వహించిన మాజీ రాజ్యసభ్యుడు జోగినిపల్లి సంతోష్ కుమార్ మరియు మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్త, తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్,తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్,తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్,కొవ్వూరి వెంకటేష్ సీనియర్ నాయకులు బసంపల్లి రామా గౌడ్,వరగంటి రమేష్ గుప్త, దొడ్ల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేగారికిజన్మదినశుభాకాంక్షలు

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( ప్రజా గొంతుక):- సద్దలోని పల్లి గ్రామ యూత్

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామం యూత్ మలక్కగారి రామకృష్ణ,యం.రా%శీ%గోపాల్, బికే.రామకృష్ణ, జయరాములు, బంట్రోతు రామకృష్ణలు గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి జన హృదయానేతకు సన్మానిస్తూ.. ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



## బతుకమ్మ ఉత్సవానికి సిద్ధమైన ధర్మసాగర్ గ్రామం

– బతుకమ్మ పండగను ఘనంగా జరుపుకుందాం ప్రవీణ్ కుమార్ పిలుపు
ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మను ధర్మసాగర్ గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆరాధనగా జరుపుకోవాలని గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, కార్యదర్శి ప్రవీణ్‌కుమార్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటి నుండి బతుకమ్మను శ్రద్ధాభక్తులతో తయారు చేసుకొని, ఈరోజు సాయంత్రం 5 గంటల వరకు వేణుగోపాల స్వామి గుడి వద్దకు తీసుకువచ్చి సమూహంగా ఉంచాలని కోరుతున్నాం. బతుకమ్మ పండుగ అనేది మన సంస్కృతికి ప్రతీక, ఆడబిడ్డల ఆరాధన పర్వదినం. ఈ పండుగలో గ్రామంలోని ప్రతి ఒక్కరు పాల్గొని సాంప్రదాయ బతుకమ్మను ఆడుతూ పాడుతూ జరుపుకోవాలని ఆయన తెలిపారు.గ్రామంలో బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో నిర్వహించేందుకు పంచాయతీ తరఫున అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రవీణ్‌కుమార్ చెప్పారు. సాయంత్రం వేణుగోపాల స్వామి గుడి ప్రాంగణంలో గ్రామ మహిళలు, బాలికలు సమూహంగా చేరి పాటలతో, ఆటలతో బతుకమ్మను ఘనంగా ఆడతారని ఆయన వెల్లడించారు.గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, యువత అందరూ పాల్గొని బతుకమ్మ పండుగను విజయవంతం చేయాలని పంచాయతీ అధికారులు ప్రజలకు పిలుపునిచ్చారు...

## పెద్దల అమావాస్య అన్నదానం

ప్రజాగొంతుక (మెదక్ ప్రతి నిది సెప్టెంబర్ 21)




పెద్దల అమావాస్య పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం నాడు ద్వారక చారిటబుల్ సొసైటీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నేత మ్యాడమ్ బాలకృష్ణ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మెదక్ పట్టణంలో రాందాస్ చౌరస్తాలో ఈ కార్యక్రమాన్ని కొనసాగించారు. ప్రతి నెల అమవాస్య రోజు మ్యాడం బాలకృష్ణ అన్నదాన వితరణ కార్యక్రమం ఉంటుందని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చెర్మన్ తోడుపునూరి చంద్రపాల్, మాజీ మున్సిపల్ వైస్ చెర్మన్ రాగి అశోక్, మాజీ కౌన్సలర్ గోదాల సాయిరాం, మాజీ మార్కెట్ కమిటీ చెర్మన్ మధు సుధన్ రావు,మాజీ మార్కెట్ డెరెక్టర్ కొండా శ్రీను, కిర్తి బేకరీ యజమాని ప్రదీప్, మ్యాడం బాలరాం, షేక్ సల్మాన్, నవీన్ చౌదరి, సయ్యద్ జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు మేనేజర్ సురేష్ చేతివాటం నకిలీ పత్రాలతో గోల్డ్ లోన్లు

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో యూనియన్ బ్యాంకులో పెద్ద ఎత్తున మోసం బయటపడింది. బ్యాంకు మేనేజర్ సురేష్ నకిలీ పత్రాలను సృష్టించి గోల్డ్ లోన్ రుణాలు తీసుకున్న విషయం వెలుగులోకి వచ్చింది.సమాచారం ప్రకారం, మేనేజర్ సురేష్ మొత్తం పది గోల్డ్ లోన్లు తీసుకుని, గోల్డ్ లాకర్‌లో అసలైన బంగారం స్థానంలో ఖాళీ పౌచ్‌లను ఉంచినట్లు బయటపడింది. ఈ మోసంతో బ్యాంకుకు సుమారు రూ.74 లక్షల 92 వేలు నష్టం జరిగినట్లు తెలుస్తోంది.ఈ అక్రమాలను గుర్తించిన బ్యాంకు ఉద్యోగి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. ఫిర్యాదు మేరకు ధర్మసాగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.గ్రామస్థులు, ఖాతాదారులు ఈ ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆర్థిక మోసంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు..

## శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి గుడికి విరాళం.

అందజేసిన వరగంటి స్వర్ణ రమేష్ గుప్త దంపతులు.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 21:



మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలోని శ్రీ శాస్త్రుల వెంకటేష్ శర్మ ఆధ్వర్యంలో అమావాస్య పర్వదినం పురస్కరించుకొని శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి దేవస్థానంలో దర్శించుకొని పూజలు హెూమం నిర్వహించి మరియు శ్రీ భగలాముఖి శక్తిపీఠం అమ్మవారి గుడికి, శివంపేట వాస్తవ్యులు వరగంటి స్వర్ణ రమేష్ గుప్త, దంపతులు విరాళం 54,000 వేల రూపాయలు శ్రీ శాస్త్రుల వెంకటేష్ శర్మ కి అందజేశారు.మరియు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బ రమేష్ గుప్త, ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త,తాజా మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, తాజా మాజీ ఉప సర్పంచ్ పద్మ వెంకటేష్,గ్రామ శాఖ అధ్యక్షులు ముద్దగాళ్ల లక్ష్మీ నరసయ్య, తాజా మాజీ వార్డు సభ్యులు వంజరి కొండల్, బాసంపల్లి పోచగౌడ్, కొవ్వూరి వెంకటేష్, సీనియర్ నాయకులు బాసంపల్లి రామా గౌడ్, దొడ్ల అశోక్,కొత్తపేట శ్రీనివాస్ గౌడ్,పుల్లయ్యగారి నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా 29వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ కాలనీలో నివాసముంటున్న చీమల శ్రీకాంత్ లివర్ ,నీటి గడ్డల వ్యాధితో బాధపడుతున్నాడని ఈ విషయాన్నీ వారి కుటుంబసభ్యులు కటుకు వినయ్ కుమార్ దృష్టికి తీసుకురాగా వారు ఈ విషయాన్నీ “హైదరాబాద్ కు చెందిన డాటా ఎకానమీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ హైదరాబాద్ వారి సహకారంతో చీమల శ్రీకాంత్ కు వైద్య ఖర్చులకు గాను 3000 వేల రూపాయలను ఆర్థిక సహాయం కటుకు వినయ్ కుమార్ ,నిమ్మరాజుల రవి కలిసి వారికీ అందజేశారు.



## ఎల్లమ్మ తల్లి గర్భగుడి తలుపులకు 80వేల రూపాయలు అందజేసిన :

అమ్రాది జగదీష్ ముదిరాజ్ ప్రజా గొంతుక//హత్నూర సెప్టెంబర్ 21//

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దేవులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఎల్లమ్మ తల్లి దేవాలయ గర్భగుడి తలుపులకు 80వేల రూపాయలు అందజేసినట్లు అమ్రాది జగదీష్ అన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు జగదీష్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు.అనంతరం జగదీష్ మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి తలుపులు ఇప్పించడానికి అవకాశం కల్పించింది అమ్మ, అమ్మ ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు అశోక్ గౌడ్, పరమేశ్ గౌడ్,నరేష్ గౌడ్ తదితరులు ఉన్నారు

## కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చరిత్రలో చెరగని ముద్ర... జమ్మికుంటలో ఘనంగా వర్ధంతి వేడుకలు

ప్రజా గొంతుక ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌక్‌లో శనివారం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పోరాట యోధుడు, ఆదర్శవాది, తెలంగాణ ఉద్యమ నేత, చేనేతల మిత్రుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.నాయకులు మాట్లాడుతూ%ొ% “కొండా లక్ష్మణ్ బాపూజీ మానవతావాది, ఉద్యమనేత, గొప్ప త్యాగశీలి” అని, ఆయన చేసిన సేవలు తెలుగు రాష్ట్రాల చరిత్రలో నిలిచిపోయాయని గుర్తుచేశారు. నిరుపేద చేనేత కుటుంబంలో జన్మించిన ఆయన నిజాం వ్యతిరేక ఉద్యమంలో అగ్రగామిగా నిలిచి మూడు తరాల తెలంగాణ ఉద్యమాలకు అహర్నిశలు శ్రమించారని తెలిపారు. ఎన్నో పదవులు అధిరోహించినా పదవులు, బిరుదులు కాదు సమాజం కోసం సేవ చేయడమే ఆయన జీవిత ధ్యేయమని పేర్కొన్నారు. తెలంగాణ స్వరాష్ట్ర సాధనకై ఆయన అన్నివర్గాల ప్రజలను ఏకం చేసి ముందుకు నడిపారని, చేనేత వృత్తి పరిరక్షణలో విశేష కృషి చేశారని వారు తెలిపారు. చేనేతల అభ్యున్నతికి, పద్మశాలిల సంఘటనా బలం పెంపొందించేందుకు ఆయన ప్రామాణిక నిర్ణయాలు తీసుకుని అనేక విధానాలు అమలు చేయించిన తీరును కొనియాడారు. బాపూజీ త్యాగం, సేవలు సమాజానికి ఆదర్శమని పేర్కొంటూ, జమ్మికుంట పట్టణంలో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసే దిశగా త్వరలో ముందుకు సాగుతామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పద్మశాలి సంఘ నాయకులు, బంధువులు అరుకాల వీరేశలింగం, ఉడుత రమేష్, కొడం డా. వీరస్వామి, సిరిమల్లె జయేంద్ర, గాజంగి వీరన్న, ఒళ్ళల రవీందర్, బోగ శ్రీనివాస్, గుట్ల మల్లికార్జున, కొండ రమేష్, గాజంగి వెంకన్న, వలస గణేష్, చందనాల జయరాములు తదితరులు పాల్గొన్నారు.

## చేనేతకు, తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన కొండ లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి


ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



ఓదెల మండల కేంద్రంలో తెలంగాణ తొలి మలిదశ ఉద్యమకారుడు, మాజీ మంత్రివర్యులు, చేనేత పద్మశాలి సమాజానికి మార్గదర్శకుడిగా నిలిచిన తెలంగాణ బాపూజీ ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 13వ వర్ధంతి వేడుకలను గ్రామ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణం పోసిన పితామహుడిగా బాపూజీ చరిత్రలో చిరస్మరణీయుడని గ్రామ శాఖ అధ్యక్షుడు ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన చేనేత వృత్తిని కాపాడటంలో, వెనుకబడిన వర్గాల అభ్యున్నతిలో విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. సమాజహితం కోసం కృషి చేయాలని యువతను పిలుపునిచ్చారు. ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ చీకట్ల మొండయ్య మాట్లాడుతూ,, బాపూజీ స్వీయ త్యాగాలతోనే తెలంగాణ రాష్ట్రం సాకారం అయ్యిందని తెలిపారు. పద్మశాలి సమాజానికి ఆయన చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో క్యాతం వెంకటేశ్వర్లు, మెరుగు భీష్మ చారి, సారంగం క్యాతం రాజేంద్రప్రసాద్, తాటికొండ రామచంద్రం, పరంధాములు, లింగమూర్తి, మల్లేశం, శంకర్ కుమార్, క్యాతం సత్తయ్య, రమేష్, బూర రామచంద్రం, కొంపెల్లి రమేష్, అరకుల సదానందం తదితరులు పాల్గొని బాపూజీ సేవలను స్మరించారు.

## సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపిన ఓరుగంటి రమణ రావు

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 21 ప్రజా గొంతుక న్యూస్




బతుకమ్మ పండుగ తెలంగాణ ప్రజల సాంస్కృతిక ఐక్యతను చాటుతోందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఓరుగంటి రమణ రావు తెలిపారు. ఆదివారం నుంచి ప్రారంభమవుతున్న ఎంగిలి పూల బతుకమ్మ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగ, పల్లెలు పట్టణాల్లో మహిళలు పిల్లాపాపలతో ప్రత్యేక సాంస్కృతిక సందడి నెలకొంటుందని చెప్పుకొచ్చారు. సబ్బండ వర్గాల భాగస్వామ్యంతో, నాటి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ అస్తిత్వ ఆకాంక్షలకు బతుకమ్మ ప్రధాన సాంస్కృతిక వేదికగా నిలిచిందని గుర్తు చేసారు

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం22 సెప్టెంబర్2025



# బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి


## సహాయ నిధి రూ.16 వేల చెక్కు పంపిణీ..

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 21 సెప్టెంబర్ 2025.

చెన్నారావుపేట మండలం లోని ఖాదర్ పేట గ్రామం లో గల బాధిత కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని ఈ రోజు గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడ మహేందర్ ఆధ్వర్యంలో, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని పంపిణీ చేశారు.చెన్నారావుపేట మండలం ఖాదర్ పేట గ్రామంలో ఈ రోజు దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుని కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గూడ మహేందర్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. మండల కేంద్రానికి చెందిన కూస వెంకట్ రెడ్డి ఆనారోగ్యానికి గురై ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందారు.ఈ మేరకు బాధిత కుటుంబాలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు 16 వేల రూపాయల చెక్కుని అందించారు.ఈ కార్యక్రమంలో ఉప్పుల దేవేందర్, కూస సుదర్శన్, పెంతల రాజు ,చాపల మధుకర్ ,పెండ్లి రాజేందర్, ముసుకు అశోక్ ,ముసుకు బుచ్చయ్య, చెవ్వ యాదగిరి ,కొత్తపల్లి వెంకటేష్ ,గూడ రవీందర్ , కూస కుమార స్వామి, గుంటి రాజశేఖర్, యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు కూసా కరుణాకర్ పాల్గొన్నారు.

# ఘనంగా చిలుముల శేషసాయి రెడ్డి జన్మదిన వేడుకలు.

శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన బండారి గంగాధర్.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, సెప్టెంబర్ 21:



మెదక్ జిల్లా. కౌడిపల్లి ప్రజా నాయకుడు అనునిత్యం ప్రజలలో ఉండే నాయకుడు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ జెడ్పిటిసి చిలిముల శేష సాయిరెడ్డి జన్మదినం సందర్భంగా నర్సాపూర్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి,మెదక్ జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్,మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు ప్రముఖ సంఘ సేవకులు బండారి గంగాధర్, బిజిఆర్ యువసేన అధ్యక్షుడు కుమ్మరి నాగరాజు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మెదక్ జిల్లా నాయిని బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మంగలి స్వామి, మరియు పిల్లుట్ల గ్రామ కాంగ్రెస్ నాయకులు బండారి కిష్టయ్య,గంగపుత్ర సంఘం అధ్యక్షుడు బండారి వెంకటేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బండారి నగేష,బండారి ముత్యాలు. బండారి ఎల్లయ్య,బండారి శ్రీనివాస్, బండారి నగేష్, గొల్లపల్లి పెద్ద నరసన్న, శివరామ గౌడ్,బండారి గోపి,బండారి సాయి కిరణ్, గాండ్ల దాసు, పిల్లి మణికంఠ,బండారి ప్రవీణ్, పిల్లుట్ల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాజీ పిల్లుట్ల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పిల్లి నరేష,బండారి శ్రీకాంత్, తదితరులు పెద్దలు పాల్గొన్నారు.



# త్వరలో జిల్లాలో ఉద్యమకారుల బస్ యాత్ర.

ఉద్యమకారులకు పెద్దన్నగా రేవంతన్న నిలవాలి...
ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఓదెల మండల కేంద్రంలో ఆదివారం విలేకరుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ మరియు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాదవ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,, దసరా తరువాత మన పెద్దపల్లి జిల్లాలోని అని మండలంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో బస్ యాత్ర చేపట్టనునామాన్ని కావున జిల్లాలోని ఉద్యమకారులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. స్వరాష్ట్ర సాధన కోసం తమ జీవితాలను త్యాగం చేసి రాష్ట్రం వచ్చిన తర్వాత అన్యాయానికి గురైన ఉద్యమకారులకు న్యాయం చేస్తామని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం 250 గజాల ఇంటి స్థలాన్ని ఇచ్చి ఉద్యమకారుల ఆత్మ గౌరవాన్ని నిలబెడతామని చెప్పడం పట్ల ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేస్తున్నారని ఉద్యమకారులకు రానున్న రోజుల్లో అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు ఉద్యమకారుల సంక్షేమమే తమకు ముఖం అని పేర్కొన్నారు. ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి తెలంగాణ ఉద్యమకారునికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు. జిల్లా మంత్రి శ్రీధర్ బాబు , పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు , రామగుండం శాసన సభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ , ఎంపీ వంశీ గార్ల నాయకత్వంలో తోరగా నాయ్యం చేస్తా బాగుంటుంది అని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , కందుల సదాశివ్, చర్లపల్లి సురేష్ గౌడ్ , వేయిగండ్ల తిరుపతి , పలకల నరసింహారెడ్డి , గజ్వేల్లి రాజేశం ,బూరుగుపల్లి పుల్లారెడ్డి పలకల కర్ణాకర్ రెడ్డి , మాచర్ల రవీందర్ , అట్టపెల్లి రాజు , వన్గముండయ్య , రామినేని శ్రీనివాస్ , కలవేని రాజయ్య ,కందుల రామయ్య , కందుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# అక్క చెల్లలకు బతుకమ్మ

## శుభాకాంక్షలు తెలిపిన ముస్కు నిశాంత్ రెడ్డి

గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 21 ప్రజా గొంతుక న్యూస్

గొల్లపల్లి మండలంలోని బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ సంతోషంగా జరుపుకోవాలని ముస్కు నిశాంత్ రెడ్డి ఆకాంక్షించారు. ముఖ్యంగా 'ఎంగిలిపూల' నుంచి 'సద్దుల బతుకమ్మ' వరకూ తొమ్మిది రోజుల పాటు సాగే ఈ పండుగలో ఆడపడుచులు బతుకమ్మలను పేర్చి, చుట్టూ తిరుగుతూ ఆడే ఆట, పాటలతో ఆనందంగా గడపాలని ఆయన కోరారు. బతుకమ్మ పండుగ కేవలం ఒక వేడుక మాత్రమే కాదని, ఇది తెలంగాణ ప్రజల జీవితాల్లో అంతర్భాగమని నిశాంత్ రెడ్డి అన్నారు. ఈ పండుగ ప్రకృతితో మానవ సంబంధాన్ని, మహిళల పట్ల సమాజానికి ఉన్న గౌరవాన్ని చాటి చెబుతుందని ఆయన అన్నారు.



# -శ్రీ స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు అన్నదాన కార్యక్రమం

– మొక్కుబడి ఉన్న దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటారు.
జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం సద్దలోనిపల్లి గ్రామంలో స్వయంభు శ్రీకృష్ణ స్వామి దేవస్థానం నందు ప్రతి అమావాస్య శనివారం రోజున మొక్కుబడి ఉన్న దాతలు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తుంటారు. అలాగే అన్ని దానాల కన్నా అన్నదానం గొప్ప అని భావించి..సుదూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా దేవస్థాన ఈవో పురేందర్ ఆధ్వర్యంలో అన్నదాతల నుండి అన్నదాన కార్యక్రమాన్ని.. ఏర్పాటు చేస్తున్నారు. మరియు నేడు అన్నదాత :సద్దలోని పల్లి గ్రామానికి చెందిన వాసి టీచర్ కృష్ణయ్య తండ్రి కీ..ర్తి..శేషులు రోగెప్ప స్వామివారికి ఇచ్చిన మొక్కు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకృష్ణ స్వామి అర్చకులు కృష్ణయ్య,పాండురంగ స్వామి, అన్నదాన కమిటీసభ్యులు,తదితరులుపాల్గొన్నారు.

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నాగరాజ్

ప్రజా గొంతుక వర్ధన్నపేట నియోజకవర్గ



ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నాగరాజు గారు..తెలంగాణ తల్లికి నిండు నూరెల్ల అందాన్ని చాటే పండుగ బతుకమ్మ పండుగ అన్నా ఎమ్మెల్యే నాగరాజు గారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైన బతుకమ్మ పండుగను రాష్ట్ర ప్రజలు అందరూ సంతోషంగా జరుపుకోవాలని గౌరవ వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి శ్రీ కేఆర్ నాగరాజు గారు ఆకాంక్షించారు. తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర మరియు నియోజకవర్గ ఆడబిడ్డలకు ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఎంగిలి పూలతో ప్రారంభమై, సద్దుల బతుకమ్మతో శోభాయమానంగా ముగిసే ఈ తొమ్మిది రోజులు ఆడపడుచుల ఆనందాల ఉత్సవమని తెలిపారు. తల్లి గౌరమ్మను పూజిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే ఈ పండుగలో భాగంగా మహిళలు ఆరాటంగా పూలను సేకరించి, వాటిని అందంగా అలంకరించి బతుకమ్మను పేర్చి, పాటలతో, నృత్యాలతో సంబరాల్లో పాల్గొనాలని ఆకాంక్షించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యే నాగరాజు గారు మహిళలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని, బతుకమ్మ పండుగను ప్రతి గృహంలో సంతోషంగా, సాంప్రదాయబద్ధంగా జరుపుకోగలిగేలా అన్ని చర్యలు తీసుకున్నామని తెలిపారు. నియోజకవర్గ మహిళా సోదర సోదరీమణులకు ముందుగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలియజేశారు. నియోజకవర్గంలో ప్రధానంగా మహిళలు బతుకమ్మ పండుగ జరుపునే ప్రాంతాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు...



# 14 లక్షలతో జరుగుతున్న సిసి రోడ్ల నాణ్యతను పరిశీలించిన దేవేందర్ రెడ్డి

ఉప్పల్ నియోజకవర్గం ప్రజా గొంతుక ప్రతినిధి

ఉప్పల్ నియోజకవర్గంలోని మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మల్లాపూర్ డివిజన్ పరిధిలోని కే ఎల్ రెడ్డి నగర్ కాలనీలో 14 లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనుల నాణ్యత ప్రమాణాలను పరిశీలించిడం జరిగినది. అనంతరం కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ కాలనీల సమగ్ర అభివృద్ధి నా ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి వర్క్ ఇన్స్పెక్టర్ భిక్షపతి , స్థానిక కాలనీ జనరల్ సెక్రెటరీ యాకుబ్ రెడ్డి, చాందు సుల్తానా, శ్రీనివాస్, తిరుమల మిలీనియం వాసులు శివ గౌడ్, రాజేష్, మూర్తి, సంతోషి శ్రీవాత్సవ, నవీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు..



# అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా ఎర్రోళ్ల శ్రీకాంత్

షాద్ నగర్. సెప్టెంబర్ 21(ప్రజా గొంతుక)

కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో నందిగామ సుధాకర్,దేశాల జైపాల్, దేశాల రమేష్,ఎర్రోళ్ల జగన్, సురేందర్,సి. ప్రేమ్ కుమార్ సమక్షంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అంబేద్కర్ యువజన నూతన అధ్యక్షుడిగా ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉపాధ్యక్షుడు కర్రోళ్ల ప్రభాకర్, కార్యదర్శి వెంకటాపురం తరుణ్, ప్రధాన కార్యదర్శి ఎక్కల అనిల్,కోశాధికారి దేశాల రాహుల్,సోషల్ మీడియా అరుణ్,నిఖిల్, ఉదయ్, ప్రచార కార్యదర్శిలు రాజేష్,శ్రీరాములు, సలహాదారుడు సురేందర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండల ఆదర్శ పాఠశాల విద్యార్థులకు ప్రతిభ.

ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ:

మునుగోడు నియోజకవర్గ ఎస్. జి .ఎఫ్ క్రీడల్లో మర్రిగూడ ఆదర్శ పాఠశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. అండర్ 14, 17 బాలికల వాలీబాల్ విభాగాల్లో ప్రథమ బహుమతి సాధించారు. అండర్ 14, 17 బాలుర వాలీబాల్ విభాగాల్లో ద్వితీయ బహుమతి కైవసం చేసుకున్నారు .మర్రిగూడ మండల ఆదర్శ ప్రిన్సిపాల్ ,ఉపాధ్యాయులు, విద్యార్థులను మర్రిగూడ మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పిల్లలను అభినందించారు.

# టీడబ్ల్యూజేఎఫ్ పై కుట్రతో విచ్ఛిన్నం చేసే వ్యక్తులకు మద్దతు లేదు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 21 సెప్టెంబర్ 2025.
టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్



తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్ ) పై కుట్ర పన్ని విచ్ఛినం చేసేందుకు వరంగల్ జిల్లాలో కొందరు వ్యక్తులు ప్రయత్నిస్తున్నారని, అలాంటి వారి పట్ల సంఘ సభ్యులు అప్రమత్తంగా ఉండాలనిటీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మెంబర్ బి. మల్లేష్ అన్నారు. నర్సంపేటలోని ఎస్ ఆర్ ఒకేషనల్ కళాశాల అవరణలో సురేష్ అధ్యక్షతన అదివారం టీడబ్ల్యూజేఎఫ్ ముఖ్యుల సమావేశం జరిగింది. ఈసందర్భంగా అయన మాట్లాడుతూ రెండు నెలల క్రితమే టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా తృతీయ మహాసభ జరిగిందని, పూర్తిస్థాయి జిల్లా కార్యవర్గం కమిటీ ఎన్నికున్న విషయం అందరికి తెలిసిందేనన్నారు. గతంలో యూనియన్ జిల్లా బాధ్యతలు గా ఉన్నవారు మూడేళ్లుగా జర్నలిస్టుల సమస్యలను, సంఘం అభివృద్ధిని పట్టించుకోకుండా సంఘాన్ని బలహీన పర్చిన వ్యక్తులు మళ్ళీ తమకే నాయకత్వం కావాలంటూ కుట్రలు చేస్తున్నారన్నారు. ఒకే పత్రికకు చెందిన ఆ నలుగురైదుగు యూనియన్ ను శాసిస్తున్నారన్నారు. చర్యలను టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడైన మామిడి సోమయ్య నేతృత్వంలో పలువురు వ్యవస్థాపక సభ్యులు, సీనియర్ జర్నలిస్టులు అడ్డుకుని ప్రజాస్వామ్య బద్ధంగా యూనియన్ బలోపేతానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగానే రెండు నెలల క్రితం వరంగల్ జిల్లాలో సభ్యత్వ నమోదు చేపట్టి జిల్లా మహాసభ, కమిటీ ఎన్నిక జరిపించడం జరిగింది. రెండు నెలలుగా జిల్లాలో సంఘం బలపడి, జర్నలిస్టుల సమస్యలపై కార్యాచరణకు పోతున్న తరుణంలో కొందరు వ్యక్తులు తమ ఉనికి పోతుందనే దురాలోచనతో సంఘం నాయకత్వం తమకే ఉండాలన్న స్వార్థ బుద్ధితో సంఘాన్ని చీల్చేందుకు ఈనెల 22 న మళ్ళీ మహాసభ అంటూ ప్రచారం చేస్తున్నారన్నారు. విచ్ఛిన్నకర వ్యక్తుల చేస్తున్న చర్యలకు జిల్లాలోని జర్నలిస్టుల మద్దతు గానీ, ప్రజాప్రతినిధుల, అధికారుల మద్దతు గానీ లేదన్నారు. కేవలం రాష్ట్ర, జిల్లా సంఘంలోని ఒక పత్రికకు చెందిన కొద్ది మంది నాయకుల, జర్నలిస్టుల మద్దతుతో ఫెడరేషన్ విచ్ఛిన్నకర చర్యలకు పాల్పడుతున్నారని విమర్శించారు. జర్నలిస్టుల సమస్యలు అనేకం ఉన్నాయి. సమస్యలపై దృష్టి పెట్టకుండా, ఉద్యమ కార్యాచరణకు పోకుండా కొందరు సంఘంలో చిచ్చుపెట్టి సంఘాన్ని చీల్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇతర సంఘాలు పాలకుల పక్షాన చేరాయి. జర్నలిస్టుల పక్షాన పోరాడుతున్న ఏకైక టీడబ్ల్యూజేఎఫ్ ను చీల్చే కుట్రలు జరుగుతున్నాయి. ఈ కుట్రల వెనుక ఎవరి హస్తం ఉందో త్వరలో భయటపడుతుంది. ఐక్యంగా,బలంగా ఉన్న ఫెడరేషన్ విచ్ఛిన్నం కానివ్వబోమన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ సంఘ సభ్యులు ఐక్యతతో విచ్ఛిన్నకర వ్యక్తుల శక్తులను తిప్పికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈసమావేశంలో టీడబ్ల్యూజేఎఫ్ టీడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు టీ. స్వామినాథ్ ,జిల్లా కోశాధికారి భానోత్ సురేష్ , సహాయ కార్యదర్శి గాదం సురేష్ , కార్యవర్గ సభ్యులు కందలోజు శ్రీనివాస్ , శెట్టిపెల్లి విజేందర్ , తౌటు శ్రీకాంత్ , వల్లభనేని కిరణ్ , మామిండ్ల వీరారెడ్డి ,మాధరపు శ్రీనివాస్ ,వీరభద్రయ్య ,కె.భరత్ ,వెంకన్న ,నరేష్ ,వెంకన్న ,శ్యామ్ తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.




## వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 21 సెప్టెంబర్ 2025.

తెలంగాణ ఆచార,సంప్రదాయాలకు ప్రతీక మన ఆడబిడ్డల ఆత్మ గౌరవాన్ని చాటే పూల వేడుక తెలంగాణ..చెన్నారావుపేట మండల ఆడబిడ్డలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు. మీ బాల్నే వెంకన్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు చెన్నారావుపేట మండలం.

# తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ

కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్.



తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన డీఎస్పీ నళిని గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. స్వరాష్ట్రం కసం తన ఉద్యోగాన్ని సైతం వదులుకుంది. ఉద్యమంలో పాల్గొన్నందుకు నాటి ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసింది. తాజాగా నళిని ఆరోగ్యానికి సంబంధించిన విషయం అందరినీ షాక్ కు గురిచేసింది. చావు బతుకుల మధ్య నళిని కొట్టుమిట్టాడుతోంది. ఈ క్రమంలో తన అనారోగ్యంపై ఫేస్ బుక్ లో పోస్ట్ చేసింది. తెలుగు రాష్ట్ర ప్రజలకు డీఎస్పీ నళిని బహిరంగ లేఖ ( వీలునామా/మరణ వాంగ్మూలం)రాసింది.ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా, ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా, అధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది. నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది. ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు (3)రోజుల నుండి నిద్ర లేదు. రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన అనే విలక్షణ కీళ్ల జబ్బు(= బ్లడ్ క్యాన్సర్ బోన్ క్యాన్సర్) నెలలుగా టైఫాయిడ్, డెంగ్యూ, చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు, ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి. తట్టుకోలేక పోతున్నాను.2018 లో ఈ జబ్బు ప్రారంభం అయినప్పుడు ఇలాంటి స్థితి యే ఏర్పడ్డపుడు,మొండి పట్టుదలతో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్ళి రాందేవ్ బాబా పంచకర్మ సెంటర్ లో నెలల తరబడి ఉంటూ నన్ను నేను బాగుచేసుకున్నాను. కానీ ఇప్పుడు నాకు అంత దూరం పోయేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు. 25 ఏండ్ల క్రితమే నా శరీరం నాన్ స్టెరాయిడల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ కు సెన్సిటివ్ గా మారిపోయింది. నేను ఫార్మసిస్టు ను కూడా. కాబట్టి అలోపతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు బాగా తెలుసు. కనుక 30 లోపు ఉండాల్సిన %=రా% ఫ్యాక్టర్ అత్యధికంగా 900 కు చేరినా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయుర్వేదమే వాడుతూ, యోగ, ధ్యానం, వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను. కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది. దాని ప్రభావమే రకరకాల ఆరోగ్య రుగ్మతలు చుట్టుముట్టాయి. ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి. వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరిస్థితిని ప్రమాద స్థాయి కి చేర్చాయి.నా గతమంతా వ్యధ భరితం. తెలంగాణ ఉద్యమ పోరాటం వల్ల నా నిలువెల్లా గాయాలే అయ్యాయి. రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహం లోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసితీరా దింపింది. సహాయం చేసేవాడు కనిపించక, నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని అనుభవించాను. మహర్షి దయానందుని దయవల్ల ఒకచక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొని, అందులో విశేషమైన కృషి చేస్తూ, యజ్ఞ బ్రహ్మగా వి. వై. పి. ఎస్. (వేద యజ్ఞ పరిరక్షణ సమితి)సంస్థాపకురాలుగా ఎదిగి, హిందీ అభిమానులను కూడా సంపాదించుకొని,నా దారిని రహదారిగా పూల బాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వికసించింది.ఇలాంటి తరుణంలో నేటి %జవీ% అధికారంలోకి రాగానే నా ఫైల్ ను ఎందుకో తెరిచారు. నాకేదో సహాయం చేస్తానని ప్రకటన చేశారు. వారిని కలిసి నా మనసులో మాట చెప్పాను. సస్పెన్షన్ పై విచారణ చేయించి ఇన్నేండ్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిన సబ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్కకట్టి( సుమారు 2 కోట్లు) ఇవ్వండి అని అడుగుతూ 16 పేజీల స్వీయ లిఖిత రిపోర్ట్ ను ఇచ్చాను. వీలైతే వేద విద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇమ్మని అడిగాను.(రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది). 6 నెలల తర్వాత నా పిటిషన్ పొజిషన్ కనుక్కుంటే చెత్త బుట్ట పాలైంది అని తెలిసింది. నా ఆఫీస్ కాపీ ని మళ్ళీ స్కాన్ చేసి పంపాను. దానిపై ఇప్పటి వరకు స్పందన లేదు.మీడియా మిత్రులకు విజ్ఞప్తి. నేను చస్తే ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయకండి.రిజైన్డ్ ఆఫీసర్, కవయిత్రి, యజ్ఞ బ్రహ్మ అని నన్ను సంభోదించండి. నా శరీరానికి జరగాల్సిన అంతిమ సంస్కారం వైదికంగా జరగాలి బ్రతుకుండగా నన్ను తెలంగాణ పోరాట విషయంలో ఏ నాయకుడు సన్మానించలేదు. నేను చనిపోయాక అంటే పోస్టుమస్ అవార్డులు, రివార్డులు ఇవ్వడానికి బయలుదేరే రాష్ట్ర నాయకులకు ఒక వినతి.బ్రతుకుండగా నన్ను పట్టించుకొని మీరు రాజకీయ లబ్ధి కోసం నా పేరును వాడుకోవద్దు.ఒకవేళ నా ఈ ప్రస్తుత దయనీయ స్థితి మీలో ఎవరో ఒకరి ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి చేరితే,నాకు సరైన, ఖరీదైన వైద్యం అందితే నేను ప్రాణాపాయ స్థితి నుండి బయట పడతాను. లేదంటే.. ఇంకా 3,4 పుస్తకాలు రచించాలని,100 వీఐపీ యజ్ఞాలు పూర్తి చేయాలని, ఆధ్యాత్మిక కేంద్రం స్థాపించి విద్యార్థులకు శిబిరాలు నిర్వహించి సనాతన ధర్మాన్ని బోధించి వారిని ధర్మ పరిరక్షకులుగా తీర్చిదిద్దాలని, మోక్ష సాధన తీవ్రతరం చేయాలని ఇలాంటి నా కోరికలు ఈ జన్మలో తీరేలా లేవు. నా పేరు పై ఉన్న ఒక్కగానొక్క ఇంటి స్థలం %జఎజూం% కు చెందుతుంది. బ్రతుకుండగా దేశ ప్రధాని ని కలవలేక పోయాను. వారు కరుణామయులు. నా మరణానంతరం వారు నా లక్ష్య సాధన కోసం ఏమైనా ఇవ్వాలి అనుకుంటే మా వేదామృతం ట్రస్ట్ కు ఇవ్వవలసిందిగా మనవి. నా జీవితపు అంతిమ లక్ష్యమైన మోక్ష సాధనను మళ్ళీ జన్మలో కొనసాగిస్తాను అని పేర్కొంది.



## సీసీ కెమెరాల ద్వారా రహదారి భద్రత, నేరాల నివారణ సులభతరం.. గోవింద్ రెడ్డి

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి

బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోనిచెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీలో ప్రజల భద్రత, శాంతి, శ్రేయస్సు కోసం ఆధునిక సీసీకెమెరాలను కాలనీవాసుల సమక్షంలో, గౌరిగ రాధిక, నరసింహ కురుమ దాత సహకారంతో ప్రతిష్టాత్మకంగా 14 సీసీ కెమెరాలు ఇన్స్పెక్టర్ ఆఫ్ మేడిపల్లి ఆర్ గోవింద్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించడం జరిగింది. అనంతరం గోవింద్ రెడ్డి మాట్లాడుతూ ఈ సీసీ కెమెరాల ద్వారా ప్రజల భద్రత మరింత బలోపేతం అవుతుంది. రహదారి భద్రత, నేరాల నివారణ, చట్టవ్యవస్థ పర్యవేక్షణలో ఇవిముఖ్యపాత్రపోషించనున్నాయి.ప్రజల సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి ప్రాంతాన్ని సేఫ్ జోన్ గా మార్చేందుకు చర్యలు కొనసాగిస్తామని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బాపిరాజు, వివిధ పార్టీలకు చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు



## ఘనంగా శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్లో బతుకమ్మ వేడుకలు...

- మల్దకల్ మండల కేంద్రంలో.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని పెట్రోల్ పంపు వెనక శ్రీ హర్షిత టాలెంట్ స్కూల్లో ఉపాధ్యా యులు విద్యార్థిని విద్యార్థులు ఈ బతు కమ్మ పండుగను సంస్కృతి సంప్రదా యాలతో బతుకమ్మ ఆడారు.మరియు ప్రకృతిలో ఉండే సహజ సిద్ధంగా ఉండే రకరకాల పూలు తెచ్చి బతుకమ్మలుగా పెట్టి సంస్కృతి కార్యక్రమాలతో అలాగే కోలాటంతో ఘనంగా నిర్వహించారు. ఈ బతుకమ్మ పండగ గురించి విద్యార్థులకు ప్రత్యేక విశిష్టత విద్యార్థులకు ప్రిన్సిపాల్ శ్వేతా రాణి వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు ప్రిన్సిపల్ శ్వేతారాణి డైరెక్టర్, రాజశేఖర్, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్. జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల ఆదివారం పద్మనాయక ఫంక్షన్ హాల్ లో పట్టణ కార్పోరేషన్ , హాజీపూర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు జన్మదినం పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిర కార్యక్రమం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథిగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ దేవాపూర్ (అదానీ) ఓరియెంటెడ్ సిమెంట్ యూనియన్ అధ్యక్షులు, కొక్కిరాల సత్య పాల్ రావు పాల్గొని ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ఇంత పెద్ద మంచి కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పుట్టినరోజు శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు దేవాపూర్ అదానీ ఓరియెంటెడ్ సిమెంట్ యూనియన్ అధ్యక్షులు, సత్య పాల్ రావు మాట్లాడుతూ రక్తదానం చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు ఇలాంటి కార్యక్రమాలు నియోజకవర్గంలో ఎన్నో చేసుకొని రక్తహీనతతో బాధపడుతున్న వారికి సహాయం చేసినట్టు అవుతుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు ఈ సందర్భంగా పేర్కొన్నారుఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం22 సెప్టెంబర్2025

# మునుగోడు నియోజకవర్గానికి తెలుగుదేశం పార్టీ షాద్నగర్ మాజీ ఎమ్మెల్యే బక్క నరసింహులు.

(ముఖ్యఅతిథిగా గట్టుప్పల మండలం ఎల్మ కన్య గ్రామానికి ముఖ్య అతిథిగా విచ్చేయనున్నారు.)ప్రజా గొంతుక ప్రతినిధి పోలే మల్లయ్య మర్రిగూడ:



నల్గొండ జిల్లా మునుగోడు నియోజకవర్గం గట్టుపల్ మండలం ఎల్మకన్య గ్రామానికి తేదీ 28. 9 .2025 ఆదివారం నాడు తెలుగుదేశం పార్టీ జెండా పండుగ ఉన్నందున ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరోనెంబర్ జాతీయ ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ షాద్నగర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బక్క నరసింహులు గారు, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బోర్డ్ నెంబర్ నన్నూరి నర్సింహారెడ్డి ,భోనగిరి పార్లమెంటు మాజీ కన్వీనర్ కృష్ణమాచారి ,టిడిపి మునుగోడు నియోజకవర్గ మాజీ కోఆర్డినేటర్ బడుగు లక్ష్మయ్య గారికి ,మునుగోడు నియోజకవర్గ పరిశీలకులు నర్సింలు గారు టిడిపి మునుగోడు నియోజకవర్గ ఏడు మండలాల్లోని చౌటుప్పల్, చండూరు మున్సిపాలిటీ కమిటీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఐదు మండలాల అధ్యక్షులు ఉపాధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎల్మ కన్య గ్రామంలో తెలుగుదేశం పార్టీ పండుగ కార్యక్రమంలో పాల్గొని తేదీ: 28. 9 .2025 నాడు అధిక సంఖ్యలో పాల్గొని గడ్డం కృష్ణ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ పండుగ ఎల్మకన్య గ్రామ శాఖ కంపే శ్రీశైలం ద్వారా జరుగుతుందని వారు తెలిపారు.

# ప్రజా పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 21 సెప్టెంబర్ 2025.
ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలకులకు గుణపాఠం చెప్పాలిఎంసిపిఐ(యు) లో చేరిన ప్రజాసంఘాల నాయకులు ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్





ఎన్నికల హామీలను విస్మరిస్తున్న పాలక పార్టీలకు ప్రజా ఉద్యమాలతోనే గుణపాఠం చెప్పాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. ఈరోజు ఎంసిపిఐ(యు) చెన్నారావుపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ గోర్మియా అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పార్టీలో చేరుతున్న ప్రజాసంఘాల నాయకులు జన్ను రమేష్ అబ్బదాసి అశోక్ ముర్రి శ్రీనులకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎన్నో ఆశలతో సాధించుకున్న రాష్ట్రంలో ప్రజా సమస్యలకు పరిష్కారం లేకపోగా అప్పుల కుప్పగా మారిందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అందని ద్రాక్షగా మారాయని గత ప్రభుత్వాల వైఫల్యాలని ఎత్తిచూపుతూ పబ్బం గడుపుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రైతాంగం ఆరుగాలం కష్టించి అప్పులు తెచ్చి పెట్టుబడి పెట్టిన సరైన విధంగా ఎరువులు అందించకపోవడం, ప్రకృతి వైపరీత్యాలు సైతం సహకరించక రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకుపోయి ప్రజల అవస్థలు పడుతున్నారని అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని గొప్పగా చెప్పి ఆచరణలో కొద్దిమందికే ఇస్తూ చేతులు దులుపుకుంటున్నారని ఇలాంటి పరిస్థితుల్లో సమస్యల పరిష్కారానికి ప్రజలను చైతన్యపరిచి ఉద్యమాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఐక్య ప్రజానాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మండల నాయకులు శ్రీను మెతుకుపల్లి రాజిరెడ్డి అచ్చ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ

రచన : మండికారి బాలాజీ అడ్వకేట్
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



బతుకమ్మ%ా
%పూలతో పూసిన గౌరమ్మ,
తెలంగాణ మట్టిలో పుట్టిన ఆడబిడ్డల హృదయరాగం.
తంగేడు పసిడి పువ్వు,
గునుగులోన గంధం,
తీరొక్క రంగు వెలుగు
అన్నీ కలిపి నీ మాల ముస్తాబు.
ఇంటింటి ముంగిట నువ్వొస్తే
ఆడబిడ్డల కనులలో దీపం వెలుగుతుంది,
గజ్జెల శబ్దంలో గుండెలు కొట్టుకుంటాయి,
సప్పట్ల రాగంలో ఆత్మ ఊగిపోతుంది.
బతుకమ్మా%ా
%నువ్వు పూల పండుగవు మాత్రమే కాదు,
మనసుల మైత్రి,
మహిళల ఏకత్వ గీతం,
ప్రకృతికి కృతజ్ఞతా పల్లవి.
ప్రతి ఏడాది నువ్వొస్తావు,
ప్రతి ఇంటి ఆవరణలో వెలుగుతావు,
ప్రతి హృదయంలో నిలుస్తావు
బతుకమ్మా, నీవే బతుకుదీపం.



# పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:21

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ కేంద్రంలో ఆచార్య శ్రీ కొండ లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి వేడుకలు పద్మశాలి సంఘం అధ్యక్షులు కుకుడాల ఆంజనేయులు అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం కార్యదర్శి గడ్డం రమణయ్య, కోశాధికారి నామని సుధాకర్,చెరుకుపల్లి ముత్యాలు,కొంగరి శ్రీను, గడ్డం కృష్ణ, గడ్డం శ్రీను, ముసని యాదగిరి,గద్దె నాగరాజు, పొదిల కృష్ణ,మంగయ్య, కుకుడాల నరేష్, సంతోష్,గుజ్జరి నవీన్, అయిటిపాముల శ్రీను,కుకుడాల వెంకటేశ్వర్లు,నామని ఆనంద్, కోటి తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాజిపేట్ మండలంలో ఉపాధ్యాయుల ఘన సన్మానం

త్వరలో ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు జారీ పిఆర్టియు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / నాగర్ కర్నూల్ :-



తిమ్మాజిపేట్ మండల పిఆర్టియు తెలంగాణ శాఖ ఆధ్వర్యంలో ఈ రోజు ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మండలం నుంచి పదోన్నతి పొందిన ఉపాధ్యాయులు నందకిశోర్, లక్ష్మీనారాయణ, రాధాకృష్ణ, పవన్‌లను ఈ సందర్భంగా సన్మానించారు. అదేవిధంగా జిల్లా పిఆర్టియు తెలంగాణ ప్రధాన కార్యదర్శి ఎస్. సాయిరెడ్డిని కూడా ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమాన్ని మండల పిఆర్టియు అధ్యక్షులు కొల్లి జైయపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పానుగంటి శేఖర్‌ల ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా గతేడాది బదిలీలు, పదోన్నతులు సాధించడంలో విజయం సాధించామని, ఈ సంవత్సరం కూడా పదోన్నతులు ఇవ్వించడంలో పిఆర్టియు ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుందన్నారు. పాఠశాలలు తెరచిన వెంటనే విద్యార్థులకు ఉచిత దుస్తులు, పాఠ్యపుస్తకాలు, నోటుపుస్తకాలు అందించడమే కాకుండా, స్కూళ్లలో స్కావెంజర్ల నియామకం, స్కూల్ గ్రాంట్ల విడుదలలో రాష్ట్ర నాయకత్వం ముందుందని వివరించారు. త్వరలోనే మిగిలిన పదోన్నతి పోస్టులు భర్తీ చేయనున్నట్లు, అలాగే ఉద్యోగులకు ఆరోగ్య కార్డులు జారీ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ శివరాం గౌడ్, మండల గౌరవాధ్యక్షులు సాంబయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పీ. అశోక్, తాడూర్ మండలం ఉపాధ్యాయులు, బిజినపల్లి మండల అధ్యక్షులు శివశంకర్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# నర్సాపూర్ నియోజకవర్గంలో టిఆర్పి లోకి భారీ చేరికలు.

కండువా కప్పి ఆహ్వానించిన నగేష్ ముదిరాజ్.టిఆర్పి రాష్ట్ర కార్యదర్శి నగేష్ ముదిరాజ్ శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 21:



మెదక్ జిల్లా.నర్సాపూర్ లో టిఆర్పి ఆవిర్భావం సందర్భంగా పలు మండలాల నుంచి భారీ ఎత్తున టిఆర్పి పార్టీలోకి చేరికలు. నర్సాపూర్ నియోజకవర్గం రుస్తుంపేట సీతారాంపూర్ నర్సాపూర్ గ్రామాలనుంచి చేరడం జరిగింది. చేరిన వారందరికీ టి ఆర్ పి రాష్ట్ర కార్యదర్శి నగేష్ ముదిరాజ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అదేవిధంగా బైక్ ర్యాలీ చేసి బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా నగేష్ ముదిరాజ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీలలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ అనేక ఉద్యమాలు ఇప్పటికే చేసి ఉన్నాము ఇక రాబోయేది బీసీల రాజ్యమే అందుకోసం మెదక్ జిల్లాతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పార్టీని బలోపేతం చేస్తున్నాం అగ్రవర్ణాల కుట్లను ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ టిఆర్పిని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురాబోతున్నామని తెలియజేశారు. బీసీలకు లక్ష కోట్లు కేటాయిస్తూ మరియు అగ్రవర్ణ పేదలకు ఇల్లు కట్టిస్తామని కార్పొరేట్ స్థాయిలో విద్యా వైద్యం అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇమాంపురం యాదగిరి గౌడ్ , ఆనంద్ కురుమ, రాములు కుమ్మరి భూషణం ,రాజు నాయక్ ,నరేష్ ,శ్రవణ్ ,సురేష్ ముదిరాజ్, శ్రీనివాస్ నాయక్ ,పల్లా కుమార్ కురుమ,శ్రీనివాస్ ముదిరాజ్,రమేష్ శ్రీనివాస్ నాయక్, కృష్ణ ముదిరాజ్,శ్రీనివాస్,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు

వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ప్రతినిధి ( ప్రజా గొంతుక న్యూస్) , 21 సెప్టెంబర్ 2025.



తెలంగాణలో బతుకమ్మ సంబరాలు 21 సెప్టెంబర్ 2025 రోజున మొదలయ్యాయి. ఈరోజు గునుగు, తంగేడు, సీతాకుచ్చులతో ఎంగిలి బతుకమ్మను జరుపుకుంటున్నారు. బతుకమ్మ పండుగ స్ఫూర్తితో మనందరం సంతోషంగా బతుకమ్మ పండుగను జరుపుకోవాలని,మన తెలంగాణ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీక, ఆడబిడ్డల ఆనందాల హరివిల్లు బతుకమ్మ పండుగ సందర్భంగా..ఆడబిడ్డలందరికీ ఎంగిలి పూల బతుకమ్మ శుభాకాంక్షలు.



# మార్కెట్ యార్డ్ లో నిర్మించిన నిర్మాణాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

ఆదివారం రోజున వ్యవసాయ మార్కెట్ కమిటీ చౌటుప్పల్ మార్కెట్ యార్డ్ లో నిర్మించిన నిర్మాణాలు సుమారుగా 1,72,000 రూపాయల విలువ గల గాల్వల్యూమ్ షెడ్ టాయిలెట్స్ మరియు సిసి నిర్మాణాలను మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,వైస్ ఛైర్మన్ ఆకుల ఇంద్రసేనా రెడ్డి,సభ్యయులు చప్పిడి సంజీవ రెడ్డి, మహమ్మద్ గౌస్ ఖాన్,సుర్వి వెంకటేశం,మర్రి రాజి రెడ్డి, మండల వ్యవసాయ అధికారి నాగారాజు,ఏనుగు రఘుమా రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ వేలిమినేడు చిమ్ముల వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ కార్యదర్శి రవీందర్ రెడ్డి సిబ్బంది చౌటుప్పల్ ప్రముఖ నాయకులు ప్రజా ప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

సోమవారం22
సెప్టెంబర్2025

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ





# శ్రీ శ్లోక స్కూల్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:21

హాలియా లోని శ్రీశ్లోక స్కూల్ లో బతుకమ్మ పండుగ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాలియా మున్సిపాలిటి కమీషనర్ మందడి రామదుర్గారెడ్డి హాజరైనారు వారు మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు తెలంగాణ నిలయమైతే అందుకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ. ప్రకృతిని ఆరాధిస్తూ తెలంగాణ సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పే పండుగ బతుకమ్మ. ఇదొక పూల పండుగ. ఎక్కడా లేని విధంగా ప్రకృతిని పూజించే పండుగ. ఈ పండుగ అంటే ఆడపిల్లలకు చాలా ఇష్టం. పేద ధనిక తేడాలు లేకుండా అందరూ కలిసిమెలిసి అడుతూ పాడుతూ బతుకమ్మని కీర్తిస్తూ జరుపుకునే పండుగ అని, ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించిన శ్లోక స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించి, విద్యార్థుల తల్లులు తెచ్చిన బతుకమ్మలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ శ్లోక స్కూల్ గ్రూప్ ఆఫ్ చైర్మన్ కుకుడాల ఆంజనేయులు, పాల్గొని బతుకమ్మ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్, కుకుడాల సంతోష్, కుకుడాల నరేష్, గుజ్జరి నవీన్,ప్రిన్సిపాల్ ఫహ సిద్ధికి, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

# శ్రీ పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ పట్టణంలో గల శ్రీ పాటిమీది భక్తాంజనేయ స్వామి దేవాలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన వితరణ నిర్వహించిన ఉడుగు రమేష్ గౌడ్ వారు తెలుపుతూ ప్రతి నెలలో అమావాస్య సందర్భంగా ఇక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు.. భక్తుల నుండి కూడా విశేష స్పందన లభిస్తుందని వారికి స్వామివారి ఆశీస్సులు ఉండి ఆయు ఆరోగ్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీశైలం,మంచికంటి భాస్కర్,బొబ్బిల్ల రాజు ముదిరాజ్,మునుకుంట్ల సత్యనారాయణ, సోమారపు సత్తయ్య,సిలివేరు శ్రీశైలం, గుజ్జల రవీందర్ రెడ్డి, ఉష్కగుల రమేష్,ఎర్రోజు యజ్ఞమాచారి,బత్తుల రమేష్,ఉడుగు శ్రీను,ఉడుగు నరసింహ,రాజాపేట శివ చారి,వీరమల్ల యాదయ్య,చెవగొని మహేష్ గౌడ్, తదితర భక్తులు పాల్గొన్నారు

# సెప్టెంబర్ 17వ తారీకు రోజు ప్రజాపాలన దినోత్సవ సందర్భంగా...

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజా గొంతుక ):



కలెక్టరేట్ నందు జరిగిన కార్యక్రమంలో రాజకీయ నాయకులు వాళ్ల ఆధిపత్య పోరులో క్రింది స్థాయి ఉద్యోగులను సస్పెండ్ చేయడం ఎంతవరకు సమంజసము సస్పెండ్ అయినటువంటి కలెక్టర్ సిసి రాఘవేంద్ర గారు అదేవిధంగా శాంతి భద్రతలు పరీక్షించే కానిస్టేబుల్ మల్లేష్ గారిని సస్పెండ్ చేయడము ప్రజా సంఘాల తరఫున ఖండిస్తున్నాము ఎందుకంటే జోగులాంబ గద్వాల జిల్లాలో రాజకీయ ఆధిపత్య పోరు గత రెండు సంవత్సరాల నుంచి రాజకీయ నాయ కులు ఒకరి బలం ఒకరు నిరూపించు కోవడం కోసం అధికార కార్యక్రమాలలో ఆధిపత్యం చెలాయించడం కోసం రాజకీయ నాయకులు ఉద్యోగస్తులను బలి పశువు చేస్తున్నారు ప్రోటోకాల్ ని పాటించడం పై అధికారులకు సంబంధిం చినటువంటి విషయం పై అధికారులకు సంబంధించినటువంటి విషయంగౌరవ పై అధికారులకు గారికి విన్నవించడం ఏమిటంటే ప్రోటోకాల్ నిబంధన ప్రకారము గ్రంథాలయ చైర్మన్గాని మార్కెట్ యార్డ్ చైర్మన్ గాని ఇద్దరు ప్రోటోకాల్ వర్తించదు ఇక్కడ జరిగిన టువంటి విషయం ఏమిటంటే రాజకీయ వర్గ పోరు ఆదిపత్యపరు నిరూపించడం కోసం రాజకీయ నాయకులు కొట్లాడుకొని ఆ తప్పిదాన్ని పై అధికారులు క్రింది స్థాయి ఉద్యోగులను బలి పశువులు చేయడం జరిగినది ఎంతసేపటికి ఉద్యోగస్తులు వాళ్ళ ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తారు తప్ప ఏ రాజకీయ నాయ కులకి ఏ పార్టీకి వత్తాసు పలకరు కావున సస్పెండ్ చేసినటువంటి కలెక్టర్ సీసీ గారిని శాంతిభద్రతలు కాపాడే పోలీసు విధుల్లోకి తీసుకొనగలరని ప్రజాసం ఘాలు డిమాండ్ చేస్తున్నాయి జరిగిన టువంటి రాజకీయ నాయకుల యొక్క పొరపాటును మళ్ళీ వేదికల దగ్గర జరగకుండా ఉండాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి సస్పెండ్ చేసినటువంటి రాఘవేంద్ర గారినిశాంతి భద్రతను కాపాడే పోలీస్ మల్లేశం గారిని వెంటనే విధులకు తీసుకోవాల్సిందిగా ప్రజా సంఘాలు కోరుతున్నాము ప్రజా సంఘాల నాయకులు ప్రజా ఫ్రంట్ నాయకులు ప్రభాకర్ గారు పౌర హక్కుల సంఘం నేత సుభాన్ గారు బహుజన రాజ్యసమితి నాయకుడు వాల్మీకి గారు దళిత సంఘాల నాయకుడు ఆర్ మోహన్ టిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కురువ పల్లయ్య గారు తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి జిల్లా నాయకుడు నాగన్నలు తదితరులు ఉన్నారు.

# సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం


ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్లో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం లో చౌటుప్పల్ మండల్ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు గట్టు సాయిసుందర్ ముదిరాజ్ పాల్గొనడం జరిగింది. అలాగే తమకు ఇచ్చిన బాధ్యతలు సక్రమంగా నిర్వహించడం జరిగింది యూత్ కాంగ్రెస్ నాయకులు ఇలాగే పార్టీ కోసం మరియు ప్రజల కోసం రానున్న స్థానిక ఎన్నికలలో ఇలాగే పని చేయాలని చెప్పి రాజగోపాల్ రెడ్డి అభినందించడం జరిగిందని గట్టు సాయి సుందర్ తెలిపారు.

# రక్తదానం చేసే వారికి గుండెజబ్బులు, క్యాన్సర్ వచ్చే అవకాశాలు తక్కువ..

ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..
కామారెడ్డి ప్రజాగొంతుక న్యూస్ ప్రతినిధి. కరుణాకర్.




కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో పట్టణానికి చెందిన మురికి రాజు మానవత దృక్పథంతో స్పందించి రక్తాన్ని అందజేయడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సర్వేల ప్రకారం ప్రతి సంవత్సరం రక్తదానం చేసే వారికి గుండెచప్పుడు క్యాన్సర్,కొలెస్ట్రాల్ వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉన్నాయి అని తెలియజేయడం జరిగిందని అన్నారు. దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి సకాలంలో రక్తం అందకపోవడంతో ప్రాణాలు కోల్పోవడం జరుగుతుందని, మానవతదృక్పథంతో స్పందించి రక్తదానానికి ముందుకు రావాలని అన్నారు రక్తదానం పైన ఉన్న అపోహలను విడనాడాలని సూచించారు.

# విద్యుత్ అంతరాయానికి

గృహ,వాణిజ్య, వ్యవసాయ,పరిశ్రమల వినియోగదారులు సహకరించగలరుబి.అమర్ సింగ్, ఏఈ మిర్యాలగూడ రూరల్ నల్గొండ జిల్లా ప్రతినిధి/ షేక్ షాకీర్: ప్రజా గొంతుక న్యూస్: సెప్టెంబర్:21



తేది. 22 సెప్టెంబర్ 2025 సోమ వారం నాడు నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలం, యాద్గర్పల్లి విలేజ్ లో కొత్త సబ్ స్టేషన్ కు వచ్చు 33కేవీ ఉట్లపల్లి ఫీడర్ నుంచి కొత్త లైన్ ఎరెక్షన్ పనులు చేయుచున్నందున , ఊట్లపల్లి సబ్ స్టేషన్ పరిధిలో గల యాద్గార్పల్లి, ఊట్లపల్లి, కాల్వపల్లి, గ్రామాలకు మరియు ఇండస్ట్రియల్- 2' ఫీడర్ పరిధి లో ఉదయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 02.00 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడును కావున దయచేసి గృహ, వాణిజ్య, వ్యవసాయ , పరిశ్రమల వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించగలరని కోరుతున్నాము



# పండుగ పూట పంచాయతీ కార్యదర్శుల పరేషాన్

ప్రజా గొంతుక వర్ధన్నపేట పండుగ పూట బతుకమ్మ పండుగ ఏర్పాటు చేయడానికి నిధులు లేక ఇబ్బంది పడుతున్నామని పలువురు పంచాయతీ కార్యదర్శులు వాపోతున్నారు ఈ మేరకు వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగినది వారు మాట్లాడుతూ గ్రామ సర్పంచులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇప్పటికే పెట్టిన డబ్బులకు బిల్లులు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు బతుకమ్మ పండుగ ఏర్పాటు కోసం ఇట్టి ఇబ్బందులు తప్పడం లేదన్నారు



# దానాలన్నింటిలో అన్నదానం గొప్పది

వాసవి యూత్ క్లబ్ ఆధ్వర్యంలో మహాలయ పక్ష అమావాస్య అన్నదానం
ప్రజా గొంతుక న్యూస్,(సెప్టెంబర్ 20)సూర్యాపేట

: మహాలయ పక్ష అమావాస్య తిథి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని వాణిజ్య భవన్ సెంటర్ లో వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వి104ఏ రీజియన్ 6 వాసవి యూత్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వెంపటి రవితేజ, యామా సంతోష్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్ని దానాలకన్నా అన్నదానమెంతో గొప్పదని అన్నారు. అన్నదానంతో ఇతరుల కడుపు నింపడం వల్ల ఎంతో పుణ్యం లభిస్తుందని చాలా మంది నమ్ముతారని అన్నారు. ఎన్నో వేల జన్మలకు గానీ మానవజన్మ ప్రాప్తించదని, అటువంటి జన్మనిచ్చిన మన పూర్వీకులను గుర్తుంచుకుని ప్రార్థించాలని పేర్కొన్నారు. పితృపక్షంలో కనీసం ఒక్కరోజైనా వారికి తర్పణం వదలాలని, సాధ్యం కాని వారు మహాలయ అమావాస్య నాడు పితృదేవతలకు పూజలు చేసి వారిని స్మరించుకోవడం అన్ని విధాలుగా శుభాలను చేకూరుస్తుందని అన్నారు. ప్రతి అమావాస్య రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అన్నదాన కార్యక్రమానికి దాతల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఈసీలు సింగిరికొండ రవీందర్,తోట శ్యామ్ ప్రసాద్,ఐపీసీలు,డిస్ట్రిక్ట్ ఇన్చార్జిలు, ఆర్సీలు, ఆర్ఎస్ లు, ఆర్ఈసిలు, జడ్సీలు, వివిధ వాసవి క్లబ్ ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బస్ స్టాండ్ ఆవరణలో అమావాస్య అన్న ప్రసాదం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపాలిటీ బస్టాండ్ ఆవరణలో అమావాస్య అన్న ప్రసాదం చౌటుప్పల్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నప్రసాద్ పంపిణీ చేశారు ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రతి అమావాస్య రోజున బస్టాండ్ అవరంలో అన్న ప్రసాదం పంపిణీ చేయడం మా ఆర్యవైశ్యులు సంతోషం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో మంచి కమిటీ భాస్కర్ గుప్తా సోమవారం సత్తయ్య కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా తడకమళ్ళ శ్రీనివాస్ నాంపల్లి శ్రీనివాస్ దాచేపల్లి శ్రీనివాస్ శోభన్ బాబు నీల రమేష్ నీలా సత్యనారాయణ ఉప్పల కృష్ణ గజ్జల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# -సోషల్ రెస్పాన్సిబిలిటీ టీం సభ్యులు నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 (ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా, అల్లంపూర్ నియోజకవర్గం అయిజ మండలం, యాపదిన్నె గ్రామంలో కుమ్మరి రవి(35) కూలీపని చేసుకొని జీవిస్తున్న క్రమంలో ఆర్థిక ఇబ్బంది ఎదురవ్వడం తొ 4 నెలల క్రితం గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయనకు ఒక భార్య ముగ్గురు పిల్లలు కుటుంభ యజమాని చనిపోవటంతొ ఇల్లు పిల్లల పోషణ కష్టంగా మారిందని కుటుంబ పోషణ కష్టంగా ఉందని మా దృష్టికి వచ్చింది. నేడు యాపదిన్నె గ్రామానికి వెళ్లి వారి ఇంటి దగ్గర ఆయన భార్య కుమ్మరి ఎల్లమ్మకు సామాజిక బాధ్యత నాయకులు 33000/- రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో అశోక్, సంజీవ్, వినోద్, బెంజమెన్, దండోరా ఆంజనేయులు, మైరాముడు, గోకారి, గ్రామస్తులు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం22
సెప్టెంబర్2025

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో మహాలయ అన్న ప్రసాద వితరణ

ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 20)సూర్యాపేట:



మహాలయ అమావాస్య సందర్భంగా వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి ఆధ్వర్యంలో దాతల సహకారంతో 500 మందికి ఆదివారం కొత్త బస్టాండ్ ఆవరణంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి వనితా క్లబ్ అధ్యక్షురాలు మిట్టపల్లి శ్రీదేవి మాట్లాడుతూ మహాలయ పితృపక్షాల్లో అన్న ప్రసాద వితరణ చేయడం చాలా విశేషం పితృదేవతల ఆశీస్సులు ఉంటాయని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఇసి ఆఫీసర్ సింగిరికొండ రవీందర్, క్యాబినెట్ సెక్రటరీ బికుమల్ల కృష్ణ, ట్రెజరర్ వెంపటి శబరినాథ్, ఐపిసిపబ్బతి వేణుమాధవ్, గుండా ఉపేందర్, గుండా శ్రీధర్,గుడుగుంట్ల విద్యాసాగరూ ,రాచకొండ శ్రీనివాస్, డిస్టిక్ ఇంచార్జ్ గో సేవ మిట్టపల్లి రమేష్, సీఎంఆర్ డిస్ట్రిక్ట్ ఇన్చార్జి కలకోట లక్ష్మయ్య, ఆర్ సి తోణుకునూరి సంతోష్ జెడ్ సి బుద్ధ శ్రీనివాస్ గుప్తా, బుద్ధ భాను తేజ, సెక్రటరీ భవాని, ట్రెజరర్ లకుమారపు పద్మజ, రాములు,కలకోట అనిత, ఊర్మిళ మొదలగు వారు పాల్గొన్నారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు

కరస్పండెంట్ జగన్మోహన్, ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య.
కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా పరిగి మండలం మల్కాపూర్ డాక్టర్.జగన్మోహన్ పాఠశాలలో కరస్పండెంట్ జగన్మోహన్, ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య ఆధ్వర్యంలో మొదటి రోజు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అట పాటలతో కన్నుల పండుగగా మా పాఠశాలలో ఉపాధ్యాయుల సమక్షంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయని తెలిపారు. తెలంగాణ రాష్టంలో మహిళలు, చిన్నారులు అత్యంత భక్తితో అట పాటలతో పెద్ద ఎత్తున జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.ప్రతి సంవత్సరం మా పాఠశాలలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం బతుకమ్మను ఆటపాటలతో గంగమ్మ ఒడిలోకి పంపివయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కి అమరవాయి గ్రామం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( ప్రజా గొంతుక)




గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు మాజీ ఎంపిటిసి పెద్ద గోపాల్ రెడ్డి మరియు తూమ్ కృష్ణారెడ్డి సీనియర్ నాయకులు జన హృదయ నేతకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి గారికి నోటు పుస్తకాలు ఇచ్చి ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీలర్ తిమ్మారెడ్డి,,జి.కే.శ్రీనివాసులు, మహేష్,తదితరులు పాల్గొన్నారు.



# గద్వాల ఎమ్మెల్యే కు శుభాకాంక్షలుతెలియజేసిన

. గద్వాల జిల్లా దివ్యాంగుల సేవా సంఘం.జిల్లా అధ్యక్షుడు టెంకాయల చంటి బాబు ఆధ్వర్యంలో..జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( ప్రజా గొంతుక)

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన హృదయ నేతకు జిల్లా దివ్యాంగుల సంఘం తరపున శాలువాతో సన్మానించి పుష్ప గుచం అందజేసి.. ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.

# మాలలకు జరుగుతున్న అన్యాయంపై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన మాల సంఘాల నేతలు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి



తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి 40 లక్షల మంది కులస్తులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ రేవంత్ రెడ్డి మాల జాతిని పూర్తిగా అణిచివేయాలనే కక్షతో ఎస్సీ వర్గీకరణ జీవో నెంబర్ 99 ప్రవేశపెట్టి ఎస్సీ లోని 59 కులాలు ఉండగా 58 కులాలకు తీవ్రంగా అన్యాయం చేస్తున్నారని గ్రూప్ త్రీ లో ఉన్న మాల ఉపకులాలకు విద్యా ఉద్యోగాల్లో రోస్టర్ పాయింట్ 22 సృష్టించి విద్యార్థులకు ఉన్నత చదువులు చదవకుండా,ఉద్యోగలు రాకుండా, ఉద్యోగాల్లో ఉన్నవారికి ప్రమోషన్లు రాకుండా తమకు ఆన్యాయం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీలలోని 58 కులాలకు జరిగిన అన్యాయంపై.. ఎస్సీ వర్గీకరణ, జీవో నెంబర్ 99 ను వెంటనే సవరించాలని,మాలలకు విద్యా ఉద్యోగాల్లో 20 లోపు రెండు రోస్టర్ పాయింట్ల కేటాయించాలని 58 కులాలకు న్యాయం చేయాలని తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి అన్ని పార్టీలకు అన్ని పార్టీల నాయకులకు కలుస్తామన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర మాల సంఘాల జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ గ్రేటర్ హైదరాబాద్ మాల సంఘాల జేఏసీ చైర్మన్ బేర బాలకిషన్ (బాలన్న గ్రేటర్) హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి మాల సంఘాల ఆధ్వర్యంలో మాల సంఘాల నాయకులతో ఎల్బీనగర్ శాసనసభ్యులు సుధీర్ రెడ్డి నీ కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడుతూ మాలలకు జరుగుతున్న అన్యాయాన్ని శాసనసభ లో చర్చించి న్యాయం జరిగేలా చూస్తాం అన్నారు. ఇంకా ఈ యొక్క కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాల సంఘాల జేఏసీ నాయకులు కనివేట నర్సింగ్ రావు , మాస శేఖర్ ,కొంద్ర లింగ స్వామి, అనుముల వీర, దేవుళ్ళ పురషోతం , మాస దామోదర్, మహేందర్ ,నాలుకల నర్సింగరావు,రెడ్డి మల్ల పెద్ద కృష్ణ. జంగ్లీ కిషన్. సంతోష్. కిషోర్,కొప్పుల అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వాజేడుకొంగాల జలపాతం లో యువకుడి గల్లంతు

వెంకటాపురం సెప్టెంబర్ (21) ప్రజా గొంతుక న్యూస్ రిపోర్టర్ సతీష్ :



ములుగు జిల్లా వాజేడు మండల పరిధిలోని కొంగల గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో ఉన్న ప్రసిద్ధ దూసలపాటి లొద్ది జలపాతంలో యువకుడు గల్లంతైన ఘటన ఆదివారం ఉదయం చోటు చేసుకుంది. తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్ ఉప్పల్ కి చెందిన మహాన్వేష్ ఎనిమిది మంది స్నేహితులతో కలిసి ఉదయం జలపాతాన్ని వీక్షించడానికి వెళ్లాడు. జలపాతం వద్ద సెల్ఫీ తీసుకుంటూ కాలుజారి నీటిలో పడిపోయాడు. స్నేహితులు గట్టిగా అరిచి సహాయం కోరగా స్థానికులు, పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు, అటవీ సిబ్బంది సహకారంతో రెస్క్యూ టీం గాలింపు చర్యలు చేపట్టింది. గల్లంతైన యువకుడి కోసం ముమ్మరంగా గాలింపు కొనసాగు తోంది. పోలీసులు ఫారెస్ట్ అధికారులు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టగా మధ్యాహ్నం సమయానికి మృతదేహం లభ్యమయింది. పంచనామాకు ఏటూర్ నాగారం గవర్నమెంట్ హాస్పిటల్ కు తరలించారు. పోలీసులు, ఫారెస్ట్ అధికారులు ఈ జలపాతం వద్ద పర్యాటకులు అనుమతి లేదని అధికారులు చెబుతున్నారు.

# గద్వాల ఎమ్మెల్యే కు శుభాకాంక్షలుతెలియజేసిన

. గద్వాల జిల్లా దివ్యాంగుల సేవా సంఘం.. జిల్లా అధ్యక్షుడు టెంకాయల చంటి బాబు ఆధ్వర్యంలో..జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 21 ( ప్రజా గొంతుక)



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జన హృదయ నేతకు జిల్లా దివ్యాంగుల సంఘం తరపున శాలువాతో సన్మానించి పుష్ప గుచం అందజేసి.. ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.

# శ్రీ బ్రిలియంట్ టెక్నో స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

మేడిపల్లి మండలం ప్రజా గొంతుక ప్రతినిధి



బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని శ్రీ బ్రిలియం టెక్నో హైస్కూల్లో బ్రతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగినాయి .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు మూడో తరగతి చదువుతున్న ఉప్పుల హర్షిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది ఈ సందర్భంగా తోటి విద్యార్థినిలు ప్రిన్సిపాల్ అభినందనలు తెలియజేశారుు

# స్కేటింగ్ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించిన ప్రకాష్ గౌడ్

ప్రజా గొంతుక.శంషాబాద్,



స్కేటింగ్ రంగంలో చిన్న వయస్సు నుంచే ప్రతిభ చూపిస్తున్న క్రీడాకారులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ ఆదివారం ప్రత్యేకంగా అభినందించారు.శంషాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎస్.కె.ఎస్. స్కేటింగ్ గ్రౌండ్‌లో మహబూబ్‌నగర్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన, క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ%ొ%"అత్యల్ప వయసులోనే స్కేటింగ్ రంగంలో రాణిస్తూ, దేశానికి, రాష్ట్రానికి గౌరవం మరియు కీర్తిని అందిస్తున్న చిన్నారులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను," అని తెలిపారు.ఈ సందర్భంగా, క్రీడాకారుల ప్రతిభను ఆసక్తిగా తిలకించిన ఎమ్మెల్యే, పోటీలలో మొదటి, రెండో, మూడో స్థానాలను గెలిచిన క్రీడాకారులకు మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి అభినందించారు.కార్యక్రమంలో నిర్వాహకులు, కోచ్‌లు, క్రీడాకారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. స్కేటింగ్ వంటి క్రీడల ద్వారా పిల్లలు మానసిక, శారీరక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కోలన్. సుష్మా మహేందర్ రెడ్డి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేష్ ముదిరాజ్, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ సంజయ్ యాదవ్,ఇతరులు పాల్గొన్నారు

# లక్ష్మి నగర్ కాలనీలో అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి నరేందర్ రెడ్డి

రాజేంద్రనగర్, ప్రజా గొంతుక



మణికొండ మున్సిపాలిటీలోని లక్ష్మి నగర్ కాలనీలో ఇంకా పూర్తికాని అభివృద్ధి పనులను తక్షణమే పూర్తి చేయమని మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మెన్ కొండకల్లా నరేందర్ రెడ్డి ఆహ్వానించారు. ప్రస్తుతం పనులు అసంపూర్ణంగా ఉండటం వల్ల ప్రజలకు ఎన్నో ఇబ్బందులు ఎదురవుతున్నాయి అని ఆయన గుర్తుచేశారు.వెంటనే సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా పనులు వేగంగా కొనసాగించమని ఆయన సూచించారు. ఈ సందర్భంగా లక్ష్మి నగర్ కాలనీ అధ్యక్షుడు, మల్లికార్జున్, సి బీరప్ప, డి. కృష్ణ, పి. శ్రీనివాస్, మాధవ్, ప్రవీణ్ మరియు కాలానివాసులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032

ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



## 9 వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన
# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




యాదాద్రి భువనగిరి జిల్లా మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో 9వ విడత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించి, కోమటిరెడ్డి సుశీలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.కంటి వైద్య పరీక్షలు చేయించుకుంటున్న తీరును పరిశీలించారు..వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వారిలో ఎంత మంది ఆపరేషన్ లకు ఎంపిక అవుతున్నారని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.వైద్య పరీక్షలు చేయించుకోడానికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజన వసతి కల్పించి స్వయంగా భోజనం వడ్డించారు...అక్కడే అందరితో కలిసి భోజనం చేశారు.ఫీనిక్స్ ఫౌండేషన్, శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాలకు భారీ స్పందన వస్తోంది.మునుగోడు నియోజకవర్గంలో ఇప్పటికే నిర్వహించిన 8 ఉచిత కంటి వైద్య శిబిరాలలో 5789 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి 1248 మందికి కంటి ఆపరేషన్లు సక్సెస్ ఫుల్ గా పూర్తి చేశారు.



## రంగారెడ్డి జిల్లాలో వృద్ధులు, వితంతులు, వికలాంగుల
# పెన్షన్ పెంపుపై ఆందోళన

నందిగామ: నర్సప్ప గూడ్, చేగూర్ గ్రామ పంచాయతీల ముందు వృద్ధులు, వికలాంగులు ఆందోళన ప్రత్యక్ష ప్రజా గొంతుక. షాద్ నగర్

రంగారెడ్డి జిల్లా నందిగామ మండలం నర్సప్ప గూడ్ మరియు చేగూర్ గ్రామ పంచాయతీల ముందు ఈరోజు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు జాంగారి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో వృద్ధులు, వితంతులు, వికలాంగులు తమ వంతుని హక్కుల కోసం ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సెక్రటరీకు వినతిపత్రం అందజేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ నందిగామ మండల ఇన్చార్జ్ చెన్నగళ్ళ శ్రావణ్ కుమార్ మాదిగ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ ప్రకారం వృద్ధులు, వితంతులు, వికలాంగులకు పెన్షన్లు వెంటనే మంజూరు చేయాలని మరియు హామీ ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాల్సిన అవసరం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులకూ దరఖాస్తు చేసిన తేదీ నుండినే పెన్షన్ ఇవ్వాలని, లేకపోతే వృద్ధులు, వితంతులు, వికలాంగుల సత్తా త్వరలో చూపిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మాదిగ మహిళా సమాఖ్య (%వీమీ%) గ్రామ అధ్యక్షురాలు కోరని మల్లమ్మ మాదిగ, పెన్షన్ దారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గ్రామాల నుండి వృద్ధులు, వితంతులు, వికలాంగులు భారీ సంఖ్యలో కార్యక్రమంలో చేరి తమ ఆందోళనను వ్యక్తం చేశారు.

# బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రతినిధి ప్రసాద్:



ధర్మసాగర్ మండల కేంద్రంలోని ధర్మసాగర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో బతుకమ్మ పండుగ ఉత్సాహంగా ప్రారంభమైంది. వేణుగోపాలస్వామి గుడి ప్రాంగణంలో గ్రామ మహిళలు, బాలికలు, చిన్నారులు ఎంగిలిపూల బతుకమ్మ ఆడుతూ సంప్రదాయ ఆటపాటలతో ఆనందాన్ని పంచుకున్నారు.సాంప్రదాయ చీరలు, రంగురంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను గుండ్రంగా చుట్టుముట్టి మహిళలు పాటలు పాడుతూ, పిల్లలు డ్యాన్సులు చేస్తూ వేదికను సందడిగా మార్చారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మ పండుగ మన తెలంగాణ మన సంస్కృతి ప్రతీక అని తెలిపారు. గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ బతుకమ్మ పండుగ ద్వారా గ్రామీణ సాంప్రదాయాలు, మహిళల ఐక్యత, ఆనందభరిత వాతావరణం మరింత బలపడుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు, స్థానిక ప్రజలు పాల్గొని ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలను వీక్షించారు.....

## టిఆర్పి పార్టీలోకి ఆహ్వానించిన
# ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు నియోజకవర్గం చౌటుప్పల్ బీసీ నాయకులు గట్టు మొగలయ్య ముదిరాజ్, జెట్ట కృష్ణ కురుమ,వేణు ముదిరాజ్ వారు ఆదివారం రోజు తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టి ఆర్ పి) పార్టీలో చేరడం జరిగింది.రాష్ట్ర కార్యాలయంలో వారికి వ్యవస్థాపక అధ్యక్షులు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మల్లన్న మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ ప్రజలకు మన పార్టీ అండగా ఉంటుందని, ప్రతి ఒక్కరూ పార్టీలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టి ఆర్ పి వర్కింగ్ ప్రెసిడెంట్ సుదాగాని హరిశంకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ బందరపు నరసయ్య గౌడ్, కోట్ల వాసుదేవ్ , భయ్యా వెంకటేశ్వర్లు యాదవ్, బొడ్డుపల్లి చంద్రశేఖర్, తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు పాల్గొన్నారు .

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సిఫారసు తో స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన గోరుకంటి శ్రీనివాస్ కీ 60000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి మునుగోడు ఇంచార్జ్ పబ్బు రాజు గౌడ్ మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య సింగిల్ విండో మాజీ చైర్మన్ చెన్న గోని అంజయ్య గౌడ్ మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్ కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు బొడిగే ఆనంద్ గౌడ్ మాజీ కౌన్సిలర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా మారగోని సురేష్ గౌడ్

వలిగొండ ప్రజా గొంతుక




వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన మారగోని సురేష్ గౌడ్ ను తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా భువనగిరి అసెంబ్లీ కోఆర్డినేటర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సురేష్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న కార్యక్రమాలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. అలాగే నా నియామకానికి సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, సోషల్ మీడియా చైర్మెన్ మొన్న సతీష్ కుమార్, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించిన
# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామంలో నీటి ఎద్దడిని నివారించడానికి ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ ( ఐఓసియల్) సహకారంతో 60 లక్షల నిర్మాణ వ్యయంతో అభివృద్ధి చేసిన రెండు( పారిశ్రామిక పార్కులో ఒకటి, మల్కాపురం గ్రామంలో మరొకటి) ఊట బావులను ప్రారంభించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.ఊట బావుల నిర్మాణానికి సహకరించిన ఐఓసీఎల్ సిబ్బందికి పుష్పగుచ్చాలు అందజేసి ఘనంగా సన్మానించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.దండు మల్కాపురంలో 10 లక్షల వ్యయంతో నిర్మించిన మహిళా భవనాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి. చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో 1.5 లక్షలు వ్యయంతో నిర్మించిన బిసి రజక కమ్యూనిటీ హాల్ భవనాన్ని ప్రారంభించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అదేవిధంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని ఊర చెరువు సుందరీకరణకు 3.1 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన రాజగోపాల్ రెడ్డి.చెట్ల తొలగింపు చెరువు కట్ట పటిష్టమయ్యే పనులు కట్ట వెడల్పు పనులతో పాటు గ్రీనరీ రైలింగ్ వివిధ పనులు చేపట్టనున్నారు.

## బతుకమ్మ పండుగ సందర్భంగా
# సౌండ్ సిస్టం ఎల్ఈడి బల్బులు అందజేత.

గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుక్క శ్రీనివాస్ సొంత నిధులతో, శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,సెప్టెంబర్ 21:





మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామ ముద్దుబిడ్డ శ్రీ చుక్క శ్రీనివాస్ గల్లీ పిల్లలకు మరియు ఆడపడుచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా సౌండ్ సిస్టం ఎల్ఈడి బల్బులు కార్పెట్స్ బహుమతిగా ఇవ్వడం జరిగింది.వారికి మా గల్లీ తరఫున ధన్యవాదాలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తానని చుక్క శ్రీనివాస్ తెలపడం జరిగింది.

# మండల ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు అరుణ్ కుమార్

జగిత్యాల జిల్లా సెప్టెంబర్ 21 ప్రజా గొంతుక న్యూస్



జగిత్యాల జిల్లాలో ఆడపడుచులందరికీ బీఆర్ఎస్ పార్టీ ఎస్ సి సెల్ అధ్యక్షుడు అరుణ్ కుమార్ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక, మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని కొనియాడారు. తీరొక్క పూలను అందంగా పేర్చి, ఆటపాటలతో పూలనే పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండగ అని పేర్కొన్నారు. నేటి నుండి మొదలయ్యే బతుకమ్మ వేడుకలను ఆడబిడ్డలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతు ప్రజలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు

## పూలను పూజించి ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక

జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రజాగొంతుక (మెదక్ ప్రతినిధి సెప్టెంబర్ 21)



జిల్లా ప్రజలందరికీ బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలందరూ కుటుంబ సమేతంగా ఆనందంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బతుకమ్మ పండుగ స్త్రీ శక్తిని ప్రతిబింబించే పండుగగా నిలుస్తుందని కలెక్టర్ తెలిపారు. బతుకమ్మలు నిమ్మజ్జనంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు.జిల్లాలో ప్రతి ఒక్కరూ ఐకమత్యంతో, సోదరభావంతో బతుకమ్మ పండుగను దిగ్విజయంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ ఆ కాంక్షించారు.



# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

స్వాతంత్ర సమరయోధుడు తెలంగాణ తొలితరం ఉద్యమ నాయకుడు కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారికి పూలమాలతో నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ చౌటుప్పల మండల అధ్యక్షులు కైరంకొండ అశోక్ కంచర్ల గోవర్ధన్ రెడ్డి అమృత దశరథ యాస అశోక్ రెడ్డి ఉడుగు వెంకటేశం గౌడ్ గోశిక పురుషోత్తం వనం ధనుంజయ గుర్రం రవీందర్ కంచర్ల వెంకట్ రెడ్డి కలుగు శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యక్ష
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు
చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ
సోమవారం22సెప్టెంబర్2025

# తొమ్మిది రోజుల పాటలతో, ఆటలతో బతుకమ్మ వేడుకలు

- స్త్రీల వైభవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ- పల్లెలో సంస్కృతి సృష్టించిన బతుకమ్మ పండుగ వేడి
- పూలతో ప్రకృతి ఆరాధన: బతుకమ్మ పండుగ సందడి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం



తెలంగాణ రాష్ట్రం లోని ప్రజలందరు ఎంతో ఆసక్తితో, ఆనందంతో వాడే తెలంగాణ సంస్కృతి ప్రతీక బతుకమ్మ పండుగ ఇది ప్రతి సంవత్సరం ఏడాది శ్రమ, కృషి తర్వాత ప్రకృతి కు కృతజ్ఞతలు తెలుపుతూ, స్త్రీల వైభవం, ఆడపడుచుల ఔన్నత్యానికి దీప గమనంగా నిలుస్తుంది.బతుకమ్మ పండుగ ప్రధానంగా ఆరు లేదా తొమ్మిది రోజులు పాటు నిర్వహించబడుతుంది. ఎంగిలి పూలనుండి సద్దుల వరకూ ప్రజలు బతుకమ్మ ఆటలతో, పాటలతో, పండుగ ఘనంగా జరుపుకొని వస్తున్నారు. ఈ పండుగ పురాతన కాలం నుండి సాగిపోతూ, తెలంగాణ పాత్రవహించు ప్రధాన జాతీయం మరియు ఆధ్యాత్మిక పండుగగా నిలిచింది. బతుకమ్మ అంటే 'బతుకు' (జీవితము) ం 'అమ్మ' (తల్లి) అని అర్థం. ఈ పండుగలో అమ్మవారిని, ప్రకృతిని పూలతో అలంకరించి ఆరాధిస్తారు. పూలతోనే ఇలా అలంకరించబడిన ప్రత్యేకమైన మడుగును "బతుకమ్మ" అంటారు. ఇది స్త్రీల చేతిలో సంరక్షించబడుతుంది. పల్లె పొలాల్లో పుష్పాలతో అలంకరించి, ఆడపడుచులు ఆడుతూ, పాడుతూ, చుట్టూ నృత్యాలు చేస్తూ పండుగను జరుపుకుంటారు. ఇది ప్రకృతికి, సంతానోత్సవానికి, కుటుంబ సార్థకతకు సంకేతంగా భావించబడుతుంది.బతుకమ్మ పండుగ ప్రారంభం ఉద్యానవనాల్లో రాత్రి పూలతో మడుగును తయారు చేయటం ద్వారా మొదలవుతుంది. పూలలో నెలకొల్పి, నగలు ఉంచి, ముగ్గులు వేసి, రంగు పూల ఇల్లు పక్కన ఓ ప్రత్యేక స్థలంలో జతచేస్తారు. తర్వాత రోజుల్లో మహిళలు సమూహంగా హోమ్మం గుడారంలో కలసి పాడుతూ, ఆటపాటలతో పండుగ వేడుకలు సాగిస్తాయి. ప్రతి రోజు కొత్త గీతలు, ఆటలు, విశేషాలు ఆనందంగా సాగే పండుగలో మహిళల యొక్క సాంస్కృతిక అనుభూతులు ప్రతిబింబిస్తాయి. బతుకమ్మ పండుగ ఒక ఆలోచనను తేల్చింది అంటే, ప్రకృతి జీవతో మెలికలా ఉండటమే. పువ్వులు, పంటలు పల్లె జనులకు సంపదగా ఉంటాయి. అందుకే ప్రకృతిని కాపాడటం, పర్యావరణాన్ని పరిరక్షించటం అత్యవసరం అని ఈ పండుగ సూచిస్తుంది. పల్లె మహిళలు, యువత పూలతో గుండెల ఆశయాలను లావడించి, ప్రకృతి పట్ల ప్రేమను చూపిస్తారు.ఈ పండుగ సమయంలో గ్రామంలో రైతులు సకల పంటలకు దీవెనలు యిచ్చి, పంటవేళ పండల్ని ఆశిస్తూ ప్రార్థనలు చేస్తారు. పిల్లలు, యువత, పెద్దలు, వృద్ధులు. అందరూ ఆనందంతో, ఆరోగ్యంతో ఉల్లాసంగా ఉంటారు. ఈ పండుగ లో భాగంగా పల్లె మహిళలుపండుగలను సంబరంగా జరుపుకుని, చుట్టుపక్కల జన జీవితాలకు వెలుగు నింపుతారు. ఇలా తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఆటపాటలతో, పూల అలంకరణలతో సంతోషకరంగా గడిపిన అనంతరం, చివర రోజు బతుకమ్మను పగటి వేళ నది, చెరువు అంచున తీసుకుని దానిపై పూలను వాటిస్తూ, ఆలయ దర్శకదేవతలకు సహ దివ్య ఆశీస్సులను పొందడం జరుగుతుంది. ఈ తీరెనాటకం బతుకమ్మ పండుగ పూర్తి అవుతుంది. బతుకమ్మ పండుగలో అందరికీ ఆరోగ్యం, సంపద, ఆనందం, పరస్పర సౌహార్దం, కుటుంబ వారసత్వం, సంస్కృతి పరిరక్షణ అనే సందేశాలు దాగి ఉన్నాయి. ఈ పండుగ ద్వారా యువత, వృద్ధులు, అందరూ కలిసి ఒకటిగా ఉండి తెలంగాణ సంస్కృతిని పటిష్టం చేస్తారు. పల్లె పడి పురాతన సంస్కృతి లును ఈ బతుకమ్మ పండుగ ద్వారా నేటి తరం యువతకి అందిస్తూ, ప్రకృతి పట్ల ప్రేమ నేర్పిస్తూ, జీవన విలువల్ని పెంచుతూ, ఆడపడుచుల స్థానాన్ని ప్రతిబింబించుతూ బతుకమ్మ తెలంగాణ ప్రజల మహత్తర వారసత్వమని చెప్పుకోవచ్చు. ప్రతి ఏడాది బతుకమ్మ పండుగ ప్రకృతి, పూల పండుగగా, ఆడపడుచుల వైభవంగా, పల్లె ప్రజల ఆనందంగా జరుపుకుంటూ, తెలంగాణ జీవనమనోభావానికి గర్వంగా నిలుస్తుంది. ఈ పండుగ వెలుగులు మీ హృదయాలలో చిరకాలం వెలిగించాలని, అందరూ ఆరోగ్యం, సంతోషంతో ఉండాలని మనసారా కోరుకుంటు..మీ ఇరుకుల్ల వీరేశం



## ఎంగిలిపూల బతుకమ్మ సందర్భంగా మహిళ చిన్నారితో

ఉప్పల్/ప్రజా గొంతుక ప్రతినిధి
చిలుక నగర్ డివిజన్

# మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి

శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సేవా సంఘం నాయకులు ప్రజా గొంతుక న్యూస్ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా బ్యూరో మామిడాల రవీందర్



మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఆదివారం తెలంగాణ జాతి పిత , బడుగు బలహీన అణగారిన వర్గాల ఆశ జ్యోతి , స్వతంత్ర సమరయోధుడు , నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరు సలిపిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి 13 వ వర్ధంతి ని శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. బాపూజీ.చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ భారత స్వాతంత్ర ఉద్యమం తో పాటు నిజాం నిరంకుశత్వం నుండి హైదరాబాద్ వీలిన సాయుధ పోరులో బాపూజీ ప్రముఖ పాత్ర పోషించారని , ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ మలి దశ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించారని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన చేనేత జౌళి శాఖ మంత్రి పదవిని కూడా తృణప్రాయంగా వదులుకున్న గొప్ప పోరాట యోధుడు బాపూజీ అని 96 ఏళ్ల వయసులో కూడా తెలంగాణ రాష్ట్రం కోసం ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద అమర నిరాహార దీక్ష చేసిన బాపూజీ తన చివరి శ్వాస వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా పోరాడిన ధీరుడు అని కొనియాడారు. కొండా లక్ష్మణ్ బాపూజీ జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని , రాష్ట్ర వ్యాప్తంగా చేనేత సహకార సంఘాల నేత కార్మిక రుణాల మాఫీకి నిధులను వెంటనే మంజూరు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మనం మేమెంతో మకాంత రాజకీయ వాటా కోసం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని, అదే విధంగా బాపూజీ కాంస్య విగ్రహాన్ని మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులను మరియు స్థానిక ప్రజాప్రతినిధులను డిమాండ్ చేసినారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఐక్య వేదిక అధ్యక్షులు, జిల్లా బీసీ జేఏసీ నాయకుడు గజెల్లి వెంకటయ్య , నాయకులు చిందం మొగిలి , అంకం చంద్రయ్య , ఏ రాజేశం , నర్సన్న , రామస్వామి , నారాయణ , అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# కోరపల్లిలో మొదటి రోజు బతుకమ్మ సంబరాలు వైభవంగా ప్రారంభం

ప్రజా గొంతుక న్యూస్ / జమ్మికుంట ప్రతినిధి/ రాజు




జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో బతుకమ్మ పండుగ శివాలయం గుడి ప్రాంగణంలో ఎంగిలిపూల బతుకమ్మ ఉత్సాహంగా ప్రారంభమైంది గుడి ప్రాంగణంలో గ్రామ మహిళలు బాలికలు చిన్నారులు ఆడుతూ పాడుతూ చుట్టూ నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా బతుకమ్మ పండుగ ప్రారంభం 9 రోజుల ఆటపాటలతో బతుకమ్మ వేడుకలు పల్లెలో సాంస్కృతి సృష్టించిన బతుకమ్మ పండుగ వేడి స్త్రీల వైభవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ ఈ పండుగ పురాతన కాలం నుండి సాగిపోతూ తెలంగాణ పాత్ర వహించు ప్రధాన జాతీయం మరియు ఆధ్యాత్మిక పండుగ గా నిలిచింది బతుకమ్మ అంటే బతుకు ( జీవితము ) అమ్మ( తల్లి) అని అర్థం ఈ పండుగలు అమ్మవారిని పకృతిని పూలతో అలంకరించి ఆరాధిస్తారు పూలతోనే ఇలా అలంకరించబడిన ప్రత్యేకమైన మడుగును బతుకమ్మ అంటారు తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో గ్రామస్తులు స్థానికులు పాల్గొని ఉత్సాహంగా బతుకమ్మ సంబరాలను వీక్షించారు




# మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు


ప్రజా గొంతుక న్యూస్, (సెప్టెంబర్ 20)సూర్యాపేట :

జిల్లా కేంద్రంలోని 33వ వార్డులోని గణేష్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ వార్డ్ ఇంచార్జ్ మీలా వంశీ స్వాతి ఆధ్వర్యంలో ఆదివారం బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ అని అన్నారు.ప్రకృతిని పూజించే గొప్ప సంప్రదాయం తెలంగాణ సొంతమని అన్నారు.ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజిస్తామని తెలిపారు.తెలంగాణ ఆడపడచులు అందరూ సంతోషంగా జరుపుకునే పెద్దపండుగ బతుకమ్మ అన్నారు.బతుకమ్మ తల్లి ఆశీస్సులతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.వార్డులోని మహిళలు, చిన్నారులు కలిసి బతుకమ్మ పాటలను ఆలపిస్తూ ఆడిపాడారు.ఈ కార్యక్రమంలో మారం పద్మ, కోట సావిత్రి,చల్లా భారతి, మీలా స్వాతి, విజయ,విమల, సుభాషిని,హిమ బిందు,లక్ష్మి,తేజస్విని,పద్మ లీల. మమత, కవిత, లక్ష్మీ,అనూష, పావని, లక్ష్మమ్మ,భద్రమ్మ,స్వాతి,దుర్గ. మంజుల, రమ, రేణుక. లక్ష్మి. స్వప్న, సత్యవతి, సరిత, చంద్రకళ, స్రవంతి,విమలమ్మ,పద్మ.మ, శ్రీధవి, సూర్యకాల, కలకోటి అనిత,మౌనిక. స్వరూప,వసంత,దండ రవి, బ్రాహ్మ చారి,కె, సత్యనారాయణ. శ్రీధర్. విక్రము, నర్సన్న,చామకురి రవి,గూడూరు రవి తదితరులు పాల్గొన్నారు

# శరన్నవరాత్రి ఉత్సవాలకు . . ఏడుపాయల ముస్తాబు

ప్రజా గొంతుక (పాపన్నపేట, సెప్టెంబర్ 22)





తెలంగాణలోని ప్రఖ్యాతిగాంచిన ఏడుపాయల వన దుర్గ మాత దేవస్థానం వద్ద జరిగే దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమవారం వైభవోపేతంగా ప్రారంభం కానున్నాయి. ప్రతి ఏటా జరిగే ఈ ఉత్సవాలలో భాగంగా దేవస్థానం అధికార యంత్రాంగం స్థానిక గోకుల్ ఫంక్షన్ హాల్ లో దుర్గామాత ఉత్సవ విగ్రహాన్ని ఏర్పాటు చేసి, ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ, భక్తులకు దర్శన భాగ్యం కల్పిస్తారు. సోమవారం ఉదయం 9:30 గం.లకు గణపతి పూజ,అఖండ దీపారాధన,పుణ్యాహవాచనం తో నవరాత్రి పూజలు ప్రారంభమవుతాయి. ఉత్సవాలలో భాగంగా మొదటి రోజైన సోమవారం బాలా త్రిపుర సుందరి దేవిగా వనదుర్గమ్మ దర్శనం ఇవ్వనున్నారు. రెండో రోజు గాయత్రీ దేవిగా,మూడో రోజు అన్నపూర్ణ దేవిగా,వరుసగా వనదుర్గాదేవిగా,మహాలక్ష్మి దేవిగా,లలితా త్రిపుర సుందరి దేవిగా,మహాచండి గా, సరస్వతి దేవిగా,దుర్గాదేవిగా,మహిషాసుర మర్దిని గా,రాజరాజేశ్వరి దేవిగా ప్రతిరోజు ఒక్కో అవతారంలో దుర్గామాత భక్తులకు దర్శనమిస్తుంది.



# తెలంగాణ సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

తెలంగాణ సంప్రదాయాలు బతుకమ్మ పండుగ విశిష్టత పండుగల ప్రాముఖ్యతలు ప్రకృతిని పండుగలకు ముడిపెట్టి పూజించడం వంటి ఆచారాలను సాంప్రదాయాలను తిలకించడానికి వరంగల్ జిల్లా 41వ డివిజన్ కు చెందిన కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ ఎంగిలి పూల బతుకమ్మ పండుగ ను పురస్కరించుకుని తీరొక్క పూవులతో బతుకమ్మను పేర్చి పూజించే విధానాన్ని తిలకించుటకు కార్పొరేటర్ గోశాల పద్మ స్వామి గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ కార్యకరమంలో వీరి వెంట 41వ డివిజన్ మహిళలు,పోలీస్ సిబ్బంది సహాయ సహకారాలు అందించారు.ఈ కార్యక్రమంలో భారీ ఎత్తున మహిళలు తదితరులు పాల్గొన్నారు.తదనంతరం అతిథులకు కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్ సన్మానం చెయ్యడం జరిగింది.ఖండాలు దాటి తెలంగాణ సంప్రదాయాలను తిలకించుటకు విచ్చేసి ప్రపంచ వ్యాప్తంగా ప్రాచుర్యం కల్పిస్తున్న అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

RNI:TGTEL/25/A1032
ప్రత్యేక
ప్రజా గొంతుక
తెలుగు దినపత్రిక
ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



# లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని భారీ ర్యాలీ

ప్రజా గొంతుక సెప్టెంబర్ 21 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి







అశ్వారావుపేట మండల కేంద్రం లో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని ఆదివారం అశ్వరావుపేటలో ఆదివాసి నాయకులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు.లంబాడీలను ఎస్టీ జాబితాలో ఉంచడం వల్ల నిజమైన ఆదివాసులకు తీవ్రమైన నష్టం కలుగుతుందన్నారు.నియోజకవర్గ నలుమూలల నుంచి ఆదివాసులు భారీ సంఖ్యలో స్వచ్ఛందంగా ఈ ర్యాలీలు పాల్గొన్నారు.చట్టబద్ధత లేకుండా ఎస్ టీ రిజర్వేషన్ పొందుతున్న లంబాడీలను ఎస్ టీ రిజర్వేషన్ నుంచి తొలగించాలని,భద్రాచలం రోడ్డులో ఉన్న శ్రీ శ్రీ కళ్యాణ మండపం నుంచి రింగు రోడ్డు సెంటర్ లో ఉన్న పోలీస్ స్టేషన్ మీదుగా ఖమ్మం రోడ్డు లో ఉన్న కొమరం భీమ్ విగ్రహం వరకు అన్ని ఆదివాసి సంఘాల నాయకుల ఆధ్వర్యంలో ఆదివాసి అస్తిత్వలను చాటుతూ నాట్య ప్రదర్శనతో భారీ ర్యాలీ నిర్వహించారు,అశ్వారావుపేట కొమరం భీమ్ విగ్రహం వద్ద ఆదివాసి నాయకులు సభను ఏర్పాటు చేశారు,అశ్వారావుపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు,సబ్ ఇన్స్పెక్టర్ యయాతి రాజు,అదనపు సబ్ ఇన్స్పెక్టర్ లు రాంమూర్తి,అఖిల మరియు పోలీస్ సిబ్బంది ట్రాఫిక్,మరియు ఎలాంటి అంతరాయాలు జరగకుండా సమయపాలన పాటించారు,ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ.ఇతర రాష్ట్రాలలో ఉన్న లంబాడీలు తెలంగాణ రాష్ట్రంలో ఎస్ టీ రిజర్వేషన్ పొందుతూ,నిజమైన ఆదివాసీలకు విద్య,ఉద్యోగ,అభివృద్ధి రంగాల పరంగా ఆదివాసీలకు నష్టం వాటిల్లుతుందని వాపోయారు,అదేవిధంగా గత కాంగ్రెస్ పార్టీ అధికారం చెలామణి కోసం లంబాడీలు ఎస్ టి జాబితాలో కలిపి ప్రస్తుతం ఆదివాసీలకు,భవిష్యత్తు లో భారీస్థాయిలో ఆదివాసీలకు పూర్తిస్థాయి నష్టం వాటిల్లే అవకాశం ఉందని,తక్షణమే లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని డిమాండ్ చేశారు,ఆదేవిధంగా లంబాడీల ను ఎస్ టీ జాబితా నుంచి తొలగించేవరకు రాష్ట్ర వ్యాప్తంగా నిత్యం భారీ బహిరంగ సభలు నిర్వహిస్తూనే ఉంటామని హెచ్చరించారు.



## ఎంగిలి పూల బతుకమ్మను అట్టహాసంగా ఆడుకున్న మాదారం కాలనీ మహిళలు

ప్రజా గొంతుక ప్రతినిధి / పరకాల (సెప్టెంబర్ 21) :

హనుమకొండ జిల్లా పరకాల పట్టణ కేంద్రంలోని మాదారంలో తెలంగాణ సాంప్రదాయ పండుగ అయిన బతుకమ్మను తంగేడు పూలతో గునుగు పూలతో తయారు చేసుకొని, ఈరోజు సాయంత్రం 5 గంటల వరకు సమూహంగా ఉంచాలని కోరు కోరుకుంటున్న కాలనీ మహిళలు సందర్భంగా వారు మాట్లాడుతూ. బతుకమ్మ పండుగ అనేది మన సంస్కృతికి ప్రతీక, ఆడబిడ్డల ఆరాధన పర్వదినం. ఈ పండుగలోగ ప్రతి ఒక్కరు పాల్గొని సాంప్రదాయ బతుకమ్మను కాలనీలో బతుకమ్మ ఉత్సవాలను ఆనందోత్సాహాలతో మాదారం కాలనీవాసులు మహిళలు, బాలికలు సమూహంగా చేరి పాటలతో, ఆటలతో బతుకమ్మను మహిళా సంఘాలు, యువత అందరూ పాల్గొని బతుకమ్మ పండుగను విజయవంతంగా మొదటిరోజు పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు

## మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్....



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట మండలంలో అక్కలకు చెల్లెళ్లకు ,ఆడబిడ్డలకు, మహిళలకు మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. పూలను పూజించడం, ప్రకృతిని ఆరాధించడం ద్వారా మహిళలు అత్యంత వైభవంగా జరుపుకునే పండుగ బతుకమ్మ, తెలంగాణ సంస్కృతి మరియు సాంప్రదాయాలకు ప్రత్యేక స్థానం కలిగిందని చెప్పారు. సంస్కృతి, సంప్రదాయాలను కొనసాగిస్తూ, ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీకగా బతుకమ్మను ప్రతి ఒక్కరు సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. తెలంగాణ సామూహిక జీవన విధానం, కష్టసుఖాలను పంచుకునే ప్రజల ఐక్యతకు ఈ పండుగ నిదర్శనమని వివరించారు. ఎంగిలిపూల నుండి సద్దుల వరకూ, తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఆటలతో పండుగ వైభవంగా జరగాలని, రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని గౌరమ్మను ప్రార్థించారు.

# ఏ ఎలక్షన్ వచ్చినా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపిస్తాం..

## హర్షం వ్యక్తం చేసిన భవన నిర్మాణ కార్మికులు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో చౌరస్తా వద్ద తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు(టిబిఎన్ఆర్ కేఎస్) ధర్పల్లి చంద్రం ఆదేశాల మేరకు మండల అధ్యక్షుడు జేరిపోతుల రాజు ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి అల్వాల ఎల్లయ్య పాల్గొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , కార్మిక శాఖ మంత్రి వివేక్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు అండగా నిలిచి లేబర్ కార్డు ఉన్న భవన నిర్మాణ కార్మికులకు ప్రమాదవశాత్తు చనిపోతే గతంలో ఆరు లక్షల ఉండగా ఇప్పుడు 10 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ అలాగే లక్ష 30 వేల రూపాయలను రెండు లక్షల రూపాయలుగా మారుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తూ వారి ప్రభుత్వానికి బచ్చన్నపేట మండలం నుండి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ,వారి వెంటే భవన నిర్మాణ కార్మికులను ఉంటామని, ఈ నిర్ణయంతో ఎన్నో కుటుంబాల జీవితాల్లో మరింత వెలుగు నిండుతుందని హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా 60 సంవత్సరాలు నిండిన భవన నిర్మాణ కార్మికులకు లేబర్ కార్డును కొనసాగించాలి అని 60 సంవత్సరాలు నిండిన కార్మికులకు ఐదువేల రూపాయలు పింఛన్ ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని వారు కోరారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు దామర బాల నరసయ్య, మండల ప్రధాన కార్యదర్శి తుడుం రాజ్ కుమార్, టైల్స్ మండల అధ్యక్షుడు గంధమల్ల కృష్ణయ్య ,పెయింటర్ సంఘం అధ్యక్షులు జేరిపోతుల మల్లేశం ,మండల నాయకులు కర్రె పర్వతాలు, మేకల ఆంజనేయులు, మేకల మల్లేష్ ,స్థానిక భాస్కర్, దేవరకొండ మల్లేశం, మెంబర్లు కొలుకూరి వెంకటయ్య, గొడుగు మల్లేశం, జెర్రిపోతుల భాస్కర్, వజ్రోజు వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎంగిలి పువ్వు బతుకమ్మ వేడుక..



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:ఎంగిలిపువ్వు బతుకమ్మ వేడుకలు సూర్యాపేటలో ఘనంగా నిర్వహించారు. ఈవేడుకల్లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి సతీమణి గుంటకండ్ల సునీత జగదీష్ రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహిళలతో కలిసి బతుకమ్మను పేర్చి కాసేపు క్యాంపు కార్యాలయంలో బతుకమ్మ పాటలకు సంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేసి.. అనంతరం జిల్లా కేంద్రంలోని బతుకమ్మ చౌరస్తాలో వేలాదిగా తరలివచ్చిన మహిళలతో సందడిగా వేడుకల్లో పాల్గొన్నారు. అలాగే విద్యానగర్ లో బిఆర్ఎస్ నాయకుడు బావ్ సింగ్ – సంధ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొని.. బతుకమ్మ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసి ఆడపడుచులందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, మాజీ మార్కెట్ చైర్మన్ ఉప్పల ఆనంద్, మాజీ కౌన్సిలర్లు నిమ్మల స్రవంతి శ్రీనివాస్ గౌడ్, ఆకుల కవిత లవకుశ, సుంకరి అరుణ రమేష్, కళ్లేపల్లి మహేశ్వరీ, సంధ్య బావ్ సింగ్, ఎండి సల్మా మస్తాన్, సారంగుల కరుణ శ్రీ, విజయ, సారగండ్ల మాణిక్యమ్మ, బొప్పని పద్మ, ఢిల్లీ పావని లతోపాటు పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు.

# ప్రతీఊరిలో పూలకళ మహిళల్లో లక్ష్మీకళ ముస్కు నిశాంత్ రెడ్డి



గొల్లపల్లి మండలం సెప్టెంబర్ 21ప్రజా గొంతుక న్యూస్ గొల్లపల్లి మండలంలోని ఆడపడుచులందరికీ మండల అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీక, మన ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అని నిశాంత్ రెడ్డి కొనియాడారు. తీరొక్క పూలను అందంగా పేర్చి, ఆటపాటలతో పూలనే పూజించే అపురూప వేడుక మన బతుకమ్మ పండగ అని పేర్కొన్నారు. నేటి నుండి మొదలయ్యే బతుకమ్మ వేడుకలను ఆడబిడ్డలందరూ ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరుతూ%ా% మండల ప్రజలందరికీ ఎంగిలిపూల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు

# ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం, చిన్నరామచర్ల గ్రామంలో, బతుకమ్మ సంబరాలు తొలిరోజు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గ్రామంలోనీ మహిళలు ఉయ్యాల పాటలు మారుమోగాయి. తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మ వేడుకల్లో.. తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మల చుట్టూ చిన్నాపెద్ద సంతోషంగా ఆడిపాడారు. పెత్రమాసం తొలిరోజు ఎంగిలిపూల బతుకమ్మతో వేడుకలు మొదలయ్యాయి. తొలిరోజు గ్రామంలో బతుకమ్మ శోభ ఉట్టిపడింది. రంగు రంగుల పూలను ఒద్దికగా పేర్చి.. రాగయుక్తమైన పాటలకు లయబద్ధమైన తాళం వేస్తూ మహిళలు ఆడిపాడారు. పూల సింగిడి నేలకు దిగిందా అన్నట్టుగా.. గ్రామంలోని వీధులన్నీ బతుకమ్మలతో మురిసిపోయాయి.తీరొక్క పూలతో తీరుగా పేర్చిన బతుకమ్మలన్ని నేలతల్లిని సింగారించాయా అన్నట్టు.. మైమరిపించాయి. రహదారులన్ని కోలాహలంగా మారాయి.మహిళలు అంబరాన్ని తాకే సంబూరంతో ఎంగిలి పూల బతుకమ్మ సంబరాన్ని జరుపుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారిణి కళ్లెం శైలజ,కంత్రి రమ,గాదెపాక దీపకళ యావళ్ల దానమ్మ, కంత్రి భాగ్య, యావళ్ల భాగ్య, రామగళ్ళ అరుణ, గాదెపాక లక్ష్మి, బెజుగం పుష్ప, సలోమి, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తు ప్రాణం తీసింది రాచపల్లికి చెందిన వ్యక్తి దుర్మరణం

ప్రజా గొంతుల ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలం గుంపుల మానేరు వాగులో మద్యం మత్తులో మునిగి మృతి చెందిన సంఘటన వివరాల్లోకి వెళితే కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం రాచపల్లి గ్రామానికి చెందిన ఆరెల్లి రవీందర్ (51) హమాలీ వృత్తి చేస్తున్న రవీందర్ తరచుగా మద్యం సేవించి కుటుంబ సభ్యులతో గొడవ పడేవాడని పోలీసులు తెలిపారు. ఆదివారం మధ్యాహ్నం కూడా మద్యం సేవించి ఇంటికి రావడంతో భార్య, కుమారుడు మందలించగా గుంపులలో గల రామభద్ర ఆలయ సమీపానికి వెళ్లాడు. అనంతరం తన కుమారుడికి ఫోన్ చేసి అక్కడ ఉన్నానని తెలిపాడు. కుమారుడు దిలీప్, బంధువు రాజు అక్కడికి చేరుకోగా ఒడ్డున బట్టలు ఉండగా, రవీందర్ నీటిలో కనిపించాడు. బయటకు రావాలని కుమారుడు పిలవగా ప్రమాదవశాత్తు లోతైన నీటిలో కొట్టుకుపోయాడు. వెంటనే కుమారుడు బయటకు తీసుకురాగా అప్పటికే స్పృహ తప్పి ఉండడంతో 108 అంబులెన్స్ ద్వారా జమ్మికుంట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు మృతుడని ధృవీకరించారు. ఈ ఘటనపై దిలీప్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు.

# దుర్గామాత ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం



ప్రజాగొంతుక న్యూస్/జనగామ రూరల్:మండలంలోని పెంబర్తి గ్రామంలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ దుర్గమ్మ తల్లి ఆలయం వద్ద మహాలయ అమావాస్య సందర్భంగా పెంబర్తి వాస్తవ్యులు కీ.శే.బండ లక్ష్మీ బండ బీరప్ప గార్ల జ్ఞాపకార్థం వారి మనుమండ్లు బండ ఐలమల్లయ్య,బండ రవి,బండ సిద్ధులు,బండ సిద్ధిలింగం,బండ బాలరాజు,బండ ప్రభాకర్,బండ బాలకృష్ణ,బండ భాస్కర్ లు ఆలయ కమిటీ అధ్యక్షతన మహా అన్నదానం కార్యక్రమం నిర్వహించి తమ పూర్వీకులను స్మరించుకున్నారు.అనంతరం అన్నదాన దాతలను ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు.వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అని,అన్ని దానాల్లో కెల్ల అన్నదానం గొప్పదన్నారు.